# ప్రపంచ ఆరోగ్యకర సమాజమే అసలైన శ్రేయస్సు !

## (12 డిసెంబర్ "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం" సందర్భంగా)

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదనకు ఒక గౌరవప్రదమైన జీవనోపాధి లాంటి అంశాలపై వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్య ఖర్చులు విపరీతంగా పెరగడం గమనిస్తున్నాం. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగి పోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరు పేదలుగా మారి పోతున్నారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది. నేడు ఉచిత పథకాలకు బదులుగా ఉచిత విద్య, వైద్యం కల్పించాలని పౌరులు ప్రభుత్వాలను కోరుకుంటున్నారు. అలాంటి వసతులు కల్పించిన ప్రభుత్వాలు ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాయి.

### ప్రజారోగ్యం ప్రభుత్వ కనీస బాధ్యత:

వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితిగతులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈ ప్రధాన విషయం పట్ల అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 12 డిసెంబర్ రోజున "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం (యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే)" పాటించుట 2006 నుంచి ఆనవాయితీగా మారింది. సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం-2025 ఇతివృత్తంగా "భరించలేని వైద్య ఖర్చులతో పెరుగుతున్న అనారోగ్య విసుగు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సార్వత్రిక ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం లాంటి సదుపాయాలను ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా నిలపాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలు తెలుసుకోవాలి.

### సార్వత్రిక ఆరోగ్య భద్రత సవాళ్ళు, అధిగమించే మార్గాలు:

సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత, విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం, ప్రైవేట్ ఆసుపత్రుల అనైతిక పోకడలు లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35 శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసరమైన సబ్బు లాంటి పదార్థాలు లేవని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటువ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగ నిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరు పేదల వైద్య ఖర్చులను తగ్గించడంతో ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత సుసంపన్నం అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలుమూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్య భద్రత వర్ధిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటు లో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి.



- ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# చక్కని అవకాశాల్ని అందిస్తున్న హస్తకళా రంగం: రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము 2023, 2024 సంవత్సరాలకు గాను జాతీయ హస్తకళా పురస్కారాలను ఈ రోజు న్యూఢిల్లీలో ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, కళ మన గతకాల జ్ఞాపకాలకూ, వర్తమాన అనుభవాలతో పాటు భవిష్యత్తు ఆకాంక్షలకు కూడా అద్దం పడుతుందన్నారు. మనుషులు ప్రాచీన కాలం నుంచీ తమ భావోద్వేగాలను చిత్రలేఖనం ద్వారానో, శిల్పకళ ద్వారానో తెలియజేస్తున్నారని రాష్ట్రపతి అన్నారు. కళ ప్రజలను సంస్కృతితో జోడిస్తుంది. అలాగే, కళ ప్రజలను ఒకరిని మరొకరితో జతపరుస్తుంది అని శ్రీమతి ద్రౌపదీ ముర్ము అన్నారు.

శతాబ్దాల నాటి నుంచీ మన హస్తకళల సంప్రదాయం చైతన్యవంతంగానూ, పదిలంగానూ నిలిచి ఉందంటే మన చేతివృత్తి కళాకారులు తరాల తరబడి కనబరుస్తున్న నిబద్ధతే కారణమని రాష్ట్రపతి అన్నారు. మన చేతివృత్తి కళాకారులు తమ మూల స్ఫూర్తిని సజీవంగా ఉంచుకుంటూనే కళనూ, తమ సంప్రదాయాన్నీ మారుతున్న కాలాలకు తగ్గట్లు మార్చుకుంటున్నారన్నారు. వారు తమ కళారూపాల్లో దేశ మూ లాల సుగంధాన్ని కాపాడుతు న్నారని రాష్ట్రపతి ప్రశంసించారు.

హస్తకళలు మన సాంస్కృతిక గుర్తింపులో ఓ భాగం మాత్రమే కాదు, అవి బతుకుతెరువుకు ఒక ముఖ్య మార్గంగా కూడా ఉన్నాయని రాష్ట్రపతి అన్నారు. ఈ రంగం దేశంలో 32 లక్షల మందికి ఉపాధిని అందిస్తోందని తెలిపారు. హస్తకళల నుంచి ఉపాధినీ, ఆదాయాన్నీ పొందుతున్న ప్రజల్లో చాలా మంది గ్రామీణ ప్రాంతాలు లేదా సుదూర ప్రాంతాలకు చెందిన వారే కావడం గమనించ తగినదని రాష్ట్రపతి అన్నారు.

హస్తకళా రంగం సాంప్రదాయికంగా బలహీన వర్గాల ప్రజలకు ఊతమిస్తున్నందున, సామాజిక సాధికారత కోసం హస్తకళల్ని ప్రోత్సహించడం ముఖ్యమని రాష్ట్రపతి వివరించారు. హస్తకళలు చేతి వృత్తుల వారికి బతుకుతెరువును చూపుతున్నాయనీ, వారికి ఒక గుర్తింపునీ, సమాజంలో గౌరవాన్నీ కలిగిస్తున్నాయని శ్రీమతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈ రంగంలో పనిచేసే వారిలో 68 శాతం మహిళలే ఉన్నందువల్ల ఈ రంగాన్ని అభివృద్ధి చేస్తే అది మహిళ సాధికారతను పటిష్ఠం చేస్తుందన్నారు.

సహజ వనరులపై, స్థానిక వనరులపై ఆధారపడడం హస్తకళా పరిశ్రమ అత్యంత గొప్ప బలం అని రాష్ట్రపతి చెప్పారు. ఈ పరిశ్రమ పర్యా వరణానికి అనుకూలమైంది, బొగ్గుపులుసు వాయువును స్వల్పంగా మాత్రమే వాతావ రణంలోకి విడుదల చేస్తుంది అని శ్రీమతి ద్రౌపదీ ముర్ము అన్నారు. నేడు పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన జీవనశైలిని ప్రపంచమంతా గుర్తిస్తోందన్నారు. ఈ కోణంలో చూస్తే, ఈ రంగం స్థిరత్వానికి దోహదపడుతుందని శ్రీమతి ద్రౌపది ముర్ము అన్నారు.

జీఐ ట్యాగ్ భారతీయ హస్తకళా ఉత్పాదనలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపునిస్తోందని తెలిసి సంతోషిస్తున్నానని రాష్ట్రపతి అన్నారు. వాటాదారులందరూ తమ ప్రత్యేకమైన ఉత్పత్తులకు జీఐ ట్యాగును పొందడానికి కృషి చేయాలని శ్రీమతి ద్రౌపదీ ముర్ము విజ్ఞప్తి చేశారు. జీఐ ట్యాగ్ వారి ఉత్పాదనలకు ఒక విశిష్ట గుర్తింపును ఇవ్వడంతో పాటు దేశ, విదేశాల్లో వారి విశ్వసనీయతను పెంపొందిస్తుందని రాష్ట్రపతి అన్నారు. ఒక జిల్లా, ఒక ఉత్పాదన (ఓడీఓపీ) కార్యక్రమం కూడా మన ప్రాంతీయ హస్తకళా ఉత్పాదనలకు అంతర్జాతీయ గుర్తింపును పటిష్ఠపరుస్తోంది అని శ్రీమతి ద్రౌపదీ ముర్ము స్పష్టం చేశారు.

మన చేతివృత్తుల వారు కొన్ని తరాలుగా సంపాదించుకున్న జ్ఞానం, అంకితభావం, కఠిన శ్రమతో భారతీయ హస్తకళా ఉత్పాదనలు ప్రపంచంలో తమ కంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నాయని రాష్ట్రపతి చెప్పారు. భారతీయ హస్తకళలకు ఉన్న డిమాండు..

ఈ రంగం వృద్ధి చెందడానికి ఎన్నెన్నో అవ కాశాల్ని అందిస్తోందని శ్రీమతి ద్రౌపదీ ముర్ము స్పష్టం చేశారు. ఈ రంగం మన యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకూ, డిజైనర్లకూ వాణిజ్య వ్యవస్థల్ని ఏర్పాటు చేయడానికి చక్కని అవకాశాల్ని అందిస్తోందని రాష్ట్రపతి అన్నారు.

# ఎస్బీఐ సేవలు ప్రశంసనీయం

## -దేశ స్థాయిలో మచిలీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్కిల్‌కి ప్రథమ స్థానం

## -ఎస్బీఐ విశ్రాంత ఏజీఎం హనుమంతరావు

మచిలీపట్నం, డిసెంబర్ 11:భారత దేశ స్థాయిలో (2025 నవంబర్) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 600 సర్కిల్స్ పరిధిలో నిర్వహించిన సర్కిల్ పనితీరులో మచిలీపట్నం రీజియన్ మొదటి స్థానం పొందిందని ఎస్బీఐ విశ్రాంత ఏజీఎం, ఎల్.ఎస్. ఎస్.వి.డి హనుమంతరావు తెలియజేశారు. గురువారం మచిలీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ బ్యాంకింగ్ ఆఫీన్ ఏజీఎం సరిపల్లి సుబ్రహ్మణ్యంకు మచిలీపట్నం లేడీ యాంప్తుల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ అన్ని పథకాలలో గుర్తింపు పొంది దేశ స్థాయిలో మచిలీపట్నం సర్కిల్ ప్రథమ స్థానం పొందటం ఎంతో ప్రశంసనీయమన్నారు. సుబ్రమణ్యం తన పదవికే వన్నె తెచ్చే విధంగా విధి నిర్వహణ



చేయటం, అంకితభావంతో అన్ని బ్రాంచీలలో ఉద్యోగస్తుల పని తీరు పెంపొందించడం ప్రధాన కారణమని అన్నారు..

ఈ సందర్భంగా మచిలీపట్నం రీజియన్ ఏజీఎం సుబ్రమణ్యం మాట్లాడుతూ తాను కూడా రాజోలు పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, ప్రభుత్వ స్కాలర్షిప్ ద్వారా డిగ్రీ పూర్తి చేసి ఆదిలాబాద్‌లో మొదలైన తన ఉద్యోగ ప్రస్తావన అంచలంచెలుగా ఎదిగి మచిలీపట్నంలో ఏజీఎం చేసే అవకాశం దక్కిందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలో అన్ని బ్యాంకుల కంటే మెరుగైన సేవలు అందిస్తూ కస్టమర్ల మన్ననలు పొందుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్స్ ఎక్కువ మంది విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు.

కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా తమ కళాశాలలో గతంలో లక్ష రూపాయలు ఖరీదు చేసే సైకిళ్ళు పేద విద్యార్థులకు అందజేశారని తెలియజేశారు. తమ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకుల అభ్యర్థుల మేరకు కళాశాలలో ఎస్బీఐ ద్వారా 15 కంప్యూటర్లు, సిమెంట్ బెంచీలు, బర్కడేలు అందజేయడంలో ఎస్బీఐ ముం దుకు వచ్చినట్లు తెలియజేశారు. మచిలీపట్నం పేరును జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు మచిలీపట్నం ప్రజలు తరపున ఎస్బీఐ ఎటిఎం సుబ్రమణ్యం కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి ఇతర అధ్యాపకులు వి ద్యార్థులు కమిటీ సభ్యులు సుబ్ర హ్మణ్యం ఘనంగా సన్మానించారు.

# నేరగాళ్లకు హెచ్చరిక..

కర్నూల్ డిసెంబర్ 11: కర్నూలు జిల్లాలో శాంతి భద్రతలు క్రమక్రమంగా దెబ్బతీస్తూ, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇద్దరు ప్రమాదకర నేర ప్రవర్తన కలిగిన వ్యక్తుల పై జిల్లా పరిపాలన అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు. కలెక్టరు డాక్టర్ ఏ. సిరి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయగా, ఈ చర్యకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపాదనలే ఆధారం. నేర బాధితులు, స్థానికులు, చట్టపరంగా నడుచుకునే పౌరుల దృష్టిలో ఇదో ధైర్యాన్నిచ్చే భారీ నిర్ణయం.

కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్(జూనీశ్రీతిఇవ బబిజీబితినీని) పరిధిలో షరీన్ నగర్‌కు చెందిన వడ్డే రామాంజనేయులు అలియాస్ వడ్డే అంజి జిల్లా నేర చరిత్రలో అత్యంత ప్రమాదకర రౌడీషీటర్ నెంబర్-1. ఇతని పై హత్యలు, హత్యాయత్నాలు, దోపిడీలు, ఎస్సీ-ఎస్టీ వర్గాల పై దాడులు, జులుం కేసులు.. ఇలా మొత్తం 17కి పైగా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. పలుమార్లు రిమాండ్‌కు వెళ్లినా, జైలు శిక్షలు అనుభవించినా, అతని నేర స్వభావంలో కొంచెమైనా మార్పు లేదు.

ఇతని వెంటనే నిలిచే మరో వ్యక్తి సస్పెక్ట్ షీటర్ 216 -పఠాన్ ఇమ్రాన్ ఖాన్. ఇతని ఖాతాలో 19 క్రిమినల్ కేసులు అందులో పలుచోట్ల హింస, దాడులు, బెదిరింపులు, సామాజిక ఉద్రిక్తతలకు దారితీసిన ఘటనలు ఉన్నాయి. 2022లో వీరిద్దరూ ఖఎఆ యాక్ట్ కింద కడప సెంట్రల్ జైలుకు తరలించినా స్వభావంలో మార్పు రాకపోవడమే కాకుండా జైలు నుంచి విడుదలైన తర్వాత మళ్లీ అదే దారిలో నడుస్తున్నాడు. ఇది అధికార యంత్రాంగాన్ని మరింత అప్రమత్తం చేసింది.

# ఇరువురిపై జిల్లా బహిష్కరణ

కర్నూల్ ప్రతినిధి,డిసెంబర్ 11: : కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో షరీన్ నగర్‌లో నివాసముండే కిరాయి హంతకుడు వడ్డే రామాంజనేయులు, సస్పెక్ట్ షీటర్ 216 పఠాన్ ఇమ్రాన్ ఖాన్‌లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అలవాటు పడిన వీరిని జిల్లా నుంచి బహిష్కరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఉత్తర్వులను జారీ చేశారు. రామాంజనేయులుపై జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 17కు పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి.

అందులో హత్యలు, దోపిడీలు, ఎస్సీ ఎస్టీ వర్గాల మీద దాడులు, జులుం కేసులు, హత్యాయత్నం ఇలా పలు రకాల కేసులు నమోదై ఉన్నాయి. అదే విధంగా మరొక వ్యక్తి అయిన పఠాన్ ఇమ్రాన్ ఖాన్ మీద కూడా సుమారు 19 క్రిమినల్ కేసులున్నాయి. పలుమార్లు వీరిపై తెలిపిన కేసుల్లో రిమాండ్‌కు వెళ్లినా, 2022లో వీరిద్దరూ కూడా ఖఆ జీఇబి నిర్బంధ ఉత్తర్వుల కింద కడప సెంట్రల్ జైల్లో ఖైదు చేయబడినప్పటికీ వీరి ప్రవర్తనలో మార్పు రాకపోగా, తదుపరి కూడా రకరకాల కేసులలో పాల్గొంటున్నారని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపా దనల మేరకు వారి ఇద్దరిపై గు రువారం బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లాలో ఇప్పటి నుండి ఎవరైనా రౌడీయిజంతో అరాచక శక్తులుగా మారి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలుగజేసే విధంగా ప్రవర్తిస్తే జిల్లా బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. మరికొందరు జిల్లా బహిష్కరణ గురించి పరిశీలనలో ఉన్నారని ఎస్పీ తెలిపారు.

# భారత్ లో మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడి... స్వాగతించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈఓ శ్రీ సత్య నాదెళ్లతో ఈ రోజు ఫలప్రదంగా చర్చలు నిర్వహించిన సందర్భంగా కృత్రిమ మేధ రంగంలో భారత్ నాయకత్వం పట్ల ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆవిష్కరణ, సాంకేతికత కోసం విశ్వసనీయ గమ్యస్థానంగా మారుతున్న భారత్ స్థానాన్ని ప్రముఖంగా పేర్కొంటూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ఆసియాలోనే భారీ పెట్టుబడిని భారత్ లో పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ చేసిన ప్రకటనను ప్రధానమంత్రి స్వాగతించారు.

శ్రీ సత్య నాదెళ్ల చేసిన పోస్టుకు స్పందిస్తూ, "కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచం భారత్ పై నమ్మకంతో ఉంది.

శ్రీ సత్య నాదెళ్లతో చాలా ఫలవంతమైన చర్చ జరిగింది. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ తన అతిపెద్ద పెట్టుబడిని భారత్ లో పెట్టనున్నందుకు సంతోషంగా ఉంది.

# ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

## -సిద్దిపేట కలెక్టర్ హైమావతి

## -మంతూరు, అనాజిపూర్‌లో ఓటింగ్ సరళి పరిశీలన



సిద్దిపేట, డిసెంబర్ 11: జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని, ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా పోలింగ్ జరుగుతోందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. ఇవాళ ఆమె రాయపోల్ మండలంలోని మంతూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అనాజిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. మధ్యాహ్నం 1 గంట వరకు క్యూ లైన్‌లో ఉన్న వారికే మాత్రమే ఓటు వేసే అవకాశం ఇవ్వాలన్నారు.

ఆ తరువాత కొత్తగా వచ్చే ఓటర్లను అనుమతించరాదన్నారు. ఓటింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్స్‌లకు లాక్ వేసి సీల్ చేయాలని, లంచ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రాసెస్ మొదలైందని, కౌంటింగ్ సెంటర్లలో ఏజెంట్లు గానీ, పోలింగ్ సిబ్బంది గానీ మొబైల్ ఫోన్లు ఉపయోగించే వీలు లేదన్నారు.

# ప్రభుత్వ శాఖలన్నీ సమర్థవంతంగా పని చేయడం వల్ల సంక్షేమం సార్థకం అవుతుంది



అమరావతి, డిసెంబర్ 11: ప్రభుత్వ శాఖలన్నీ సమర్థవంతంగా పని చేయడం వల్ల సంక్షేమం సార్థకం అవుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ రోజు స్థానిక కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్‌హాలులో వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పట్టు పరిశ్రమ, డిఆర్డీఓ, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖలలో అమలవుతున్న పథకాలు, లక్ష్యాలు, వాటి అమలు ఇప్పటి వరకు సాధించిన ప్రగతి.. ఇంకనూ సాధించ వలసిన ప్రగతికి తీసుకున్న చర్యలు, చేపట్టాల్సిన కార్యాచరణ తదితరాల విషయాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక సాయం

బంటుమిల్లి,డిసెంబర్ 11: బంటుమిల్లి గ్రామంలోని బంటు పల్లి కోటేశ్వరరావు ఇళ్ళు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయింది. సర్వం కోల్పోయిన కోటేశ్వరరావు కుటుంబాన్ని పెడన జనసేన నాయకులు లింగం నాగేశ్వరరావు పరామర్శించారు. ఆ కుటుంబానికి ఎల్‌విఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు లింగం నాగేశ్వరరావు రూ.10,000 నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల ఆర్ఐ శివశంకర్, పెందూరు గ్రామ వీఆర్వో సుదర్శన్, సుగుణం జన, పట్టపు నాగబాబు, అల్లం సత్యనారాయణ, పత్తి రాముడు, లింగం ఫణి భోగిరెడ్డి బాబి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
డా॥ మాడభూషి రంగాచార్య స్మారక కమిటీ
1-7-79, చైతన్యపురి, హైదరాబాద్-500060. సెల్ నెంబర్: 9440444019



ద్విదశాబ్ది సభ
స్మరణ (గ్రంథావిష్కరణ)
వేదిక: రవీంద్రభారతి, సమావేశ మందిరం, మొదటి అంతస్థు, హైదరాబాద్
సమయం: 14 డిసెంబర్ 2025 ఆదివారం సాయంకాలం 5.30 ని॥లకు
అధ్యక్షులు : డా॥ డి. చంద్రశేఖరరెడ్డి
ముఖ్య అతిథి, గ్రంథావిష్కరణ : నిఖిలేశ్వర్
విశిష్ట అతిథి : డా॥ ఏనుగు నరసింహారెడ్డి
వక్తలు : సుధామ
డా॥ నాళేశ్వరం శంకరం
డా॥ బెల్లంకొండ సంపత్ కుమార్
డా॥ జతిన్ కుమార్
శీలా సుభద్రాదేవి
అధ్యక్షులు
అందరూ ఆహ్వానితులు
మాడభూషి లలితాదేవి
కన్వీనర్

# న్యూఢిల్లీలో సంప్రదాయ వైద్యంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ 2వ అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు భారత్ సహకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:సంప్రదాయ వైద్యంపై 2వ అంతర్జాతీయ సదస్సును డిసెంబరు 17-19 తేదీల్లో భారత్, ప్రపంచ ఆరోగ్య సంస్థ న్యూఢిల్లీలో సంయుక్తంగా నిర్వహిస్తాయి. సంప్రదాయ వైద్యంలో ఆవిష్కరణ, ఆచరణాత్మక అభ్యసనం, భవిష్యత్తు వ్యూహాలపై మూడు రోజుల పాటు సాగే ఈ సదస్సులో ప్రపంచ నాయకులు, విధాన నిర్ణేతలు, పరిశోధకులు, నిపుణులు చర్చిస్తారు.

దీనికి సంబంధించి డిసెంబరు 8వ తేదీ నిర్వహించిన సన్నాహక కార్యక్రమానికి కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి శ్రీ ప్రతాప్రరావు జాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ- సంప్రదాయ వైద్యంలో ఇనుమడిస్తున్న భారత్ ప్రాబల్యంతోపాటు శాస్త్రీయ విశ్వసనీయత, ప్రపంచ సహకార విస్తృతి, బలోపేతంలో జాతీయ పరిశోధన సంస్థల పాత్రను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

ఆయుర్వేద పరిశోధనలు, వైద్య ప్రయోగాలకు మార్గనిర్దేశంలో ఢిల్లీ రాజధాని ప్రాంతంలోని 'సీసీఆర్ఏఎస్' పరిధిలోగల కేంద్రీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ (సీఏఆర్ఐ) కీలక పాత్ర పోషిస్తోంది. దీనిపై ఇనిస్టిట్యూట్ తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ హేమంత పాణిగ్రాహి మాట్లాడుతూ- 'సీఏఆర్ఐ' సమగ్ర పరిశోధనలు... ముఖ్యంగా వైద్య పరీక్షలు, ప్రాథమిక-విధాన సంబంధిత పరిశోధనలు ప్రధాన జీవనశైలి, సాంక్రమికేతర వ్యాధులను నయం చేసే సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాయని తెలిపారు. ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య కేంద్రాలు, ప్రస్తుత పరిశోధనాధ్యయనాలు, వృత్తిగత శిక్షణ కార్యక్రమాలు వంటివన్నీ ఆచరణాత్మక సంప్రదాయ ఆరోగ్య సంరక్షణపై జాతీయ ప్రాథమ్యాలకు అనుగుణంగా ఉన్నాయని ఆయన చెప్పారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో నిర్వహించే సదస్సులో- ప్రపంచవ్యాప్త ప్రజారోగ్య విధానాల్లో సంప్రదాయ వైద్యాన్ని ఏకీకృతం చేసే దిశగా మంత్రి మండలి స్థాయి చర్చలు, శాస్త్రీయ బృంద గోష్ఠి, ప్రదర్శనలు, ప్రపంచ విజ్ఞాన-భాగస్వామ్య సమావేశాలు వంటివి నిర్వహిస్తారు.

# ఈనెల 12 నుంచి 14 వరకు జేఎల్ఎన్ స్టేడియంలో జరిగే 15వ నేషనల్ స్ట్రీట్ ఫుడ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: వేవ్స్, క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ (సీఐసీ) వంటి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యక్రమాలు దేశంలో పెరుగుతున్న సృజనాత్మక ప్రతిభను వెలుగులోకి తెస్తూనే ఉన్నాయి. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, సింఫనీ ఆఫ్ ఇండియా పోటీల విజేతలు ఢిల్లీ వేదికగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఒకటైన నేషనల్ స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ 15వ ఎడిషన్‌లో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు. ఇది రుచికరమైన ప్రాంతీయ వంటకాల నుంచి ప్రసిద్ధ స్ట్రీట్ ఫుడ్ వరకు విభిన్న రుచులను ఒకచోట చేర్చే గొప్ప ఉత్సవం.

ఈనెల 12 నుంచి 14 వరకు న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే ఈ ఉత్సవంలో ప్రసిద్ధ గాయకులు కైలాష్ ఖేర్, నటులు ఆశిష్ విద్యార్థి, శ్రీలంక పాప్ ఆర్టిస్ట్ యొహాని, గీత రచయిత-గాయకులు అమితాబ్ ఎస్ వర్మ, హిప్-హాప్ కళాకారులు ఎమ్‌సీ స్క్వేర్, కుల్లార్ జి.ల ప్రదర్శనలతో పాటు క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ - సీజన్ 1 విజేతల అద్భుత ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

మూడు రోజుల ఈ సాంస్కృతిక వేడుకలో ఉత్తేజకరమైన సీఐసీ సంగీత శ్రేణిని నిర్వహిస్తున్నారు

బ్యాండ్ శివోహం (బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్) - సభ్యులు ప్యాడీ, సన్నీ, అషు, హితేష్ సూఫీల బృందం మెలోడీలు, బాలీవుడ్ క్లాసిక్‌లను ప్రదర్శిస్తారు.

చిరాగ్ తోమర్ (సింఫనీ ఆఫ్ ఇండియా) పెర్కషనిస్ట్ సాహిల్ వర్మతో కలిసి ప్రసిద్ధ బాలీవుడ్ హిట్‌లను ప్రదర్శిస్తారు.

నిషు శర్మ (బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్) రాజస్థానీ జానపద సంగీతాన్ని ఈ వేదికపై ప్రదర్శిస్తారు.

నయన్ కృష్ణ (సింఫనీ ఆఫ్ ఇండియా) ఫ్లూట్ వాయిద్య ప్రదర్శన.

మాల్దీవులకు చెందిన విజయవంతమైన బ్యాండ్ భారత్‌లో తొలిసారి ప్రదర్శన ఇస్తుంది. ఇది ఈ వేడుకలకు అంతర్జాతీయ కోణాన్ని జోడిస్తుంది.

సీఐసీ, వేవ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈ యువ కళాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ తమదైన ముద్ర వేస్తున్నారు. బాటిల్ ఆఫ్ బ్యాండ్స్, సింఫనీ ఆఫ్ ఇండియా విజేతలు ముంబయిలోని వేవ్స్ కార్యక్రమంలో తమ కళాత్మక పరిధితో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. మెల్‌బోర్న్‌లోని ప్రధాన వేవ్స్ బజార్ గ్లోబల్ ఔట్‌రీచ్ ఈవెంట్స్, ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో, టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వంటి అంతర్జాతీయ వేదికలపైనా తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. నేషనల్ స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌లో వారి భాగస్వామ్యం వారి సృజనాత్మక ప్రయాణంలో మరో కీలక ముందడుగు కానుంది. ఇది మరింత విస్తృతమైన, విభిన్నమైన ప్రేక్షకులతో అనుసంధాన మయ్యేందుకు వారికి సహాయపడుతుంది.

భారత ఆరెంజ్ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం

కళాకారులు, ఔత్సాహికులు తమ సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి... వేవ్స్ వేదికగా దానిని ప్రదర్శించడానికి... వారి ప్రతిభ, సృజనాత్మకతల ద్వారా ఆదాయాన్ని ఆర్జించడానికి... జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత అవకాశాలను పొందడానికి... తద్వారా భారత ఆరెంజ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వేవ్స్ ప్రధాన కార్యక్రమం కింద నిర్వహిస్తున్న ఒక కీలక కార్యక్రమమే ఈ క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్. ఇది సంగీతం, చలనచిత్రం, యానిమేషన్, వీఎఎక్స్, గేమింగ్, కామిక్స్, ఏఐ, ఎక్స్ఆర్, డిజిటల్ మీడియా వంటి వివిధ మీడియా-వినోద రంగ విభాగాల్లో భారత సృజనాత్మక ప్రతిభను గుర్తించడం, ప్రోత్సహించడం, నిర్వహించడం, ప్రదర్శించడం లక్ష్యంగాగలది.

# కొత్తూరు మండలంలో ఎన్నికలు ప్రశాంతం

## -మండలంలో 91.28 పోలింగ్ శాతం నమోదు
## -సరిపోని వీల్ చైర్స్, గదులతో ప్రజల ఇబ్బందులు
## -ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్



కొత్తూరు, డిసెంబర్ 11:మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కొత్తూరు మండలంలో నిర్వహించిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆతర్వాత పోలింగ్ ఊపందుకుంది.

కొత్తూరు మండలంలో మొత్తం 12 గ్రామపంచాయతీలలో మొత్తం 16813 ఓటర్లు ఉండగా అందులో 15346 మంది పోలింగ్‌లో పాల్గొనగా 7734 పురుషులు, 7622 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తంగా 91.28 పోలింగ్ శాతం నమోదైందని అధికారులు తెలిపారు.

మండలంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనపడుతుంది. పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు వచ్చేటువంటి రోగులు , వయోవృద్ధులు, వికలాంగులకు సరైన సదుపాయాలు కల్పించకపోవటంతో వారు అవస్థలు పడ్డారు. ముఖ్యంగా మేజర్ గ్రామపంచాయతీల్లో సైతం ఓటు వేసేందుకు వచ్చేటువంటి రోగులు , వయోవృద్ధులకు, వికలాంగులకు వీల్ చైర్స్ తగిన సంఖ్యలో అధికారులు ఏర్పాటు చేయకపోవటంతో ఓటర్లు చాలా ఇబ్బందులకు గురయ్యారు.

పోలింగ్ కేంద్రాలలో ఒకే గదిలో రెండేసి వార్డుల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటంతో తమ వార్డు ఏదోనని కాస్త అయోమయానికి గురయ్యారు. అంతేకాకుండా శేరిగూడ బద్రాయ పల్లిలో గదుల కొరత ఉండటంతో అధికారులు పోలింగ్ కేంద్రాలను పాఠశాల ఆవరణలోని వరండాలలో షామియానాల్లో, వంట గదుల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో ఓటర్లు ఇరుకు ఇరుకు గదుల్లో ఇబ్బందులకు గురయ్యారు. ఎన్నికలను నిర్వహించే అధికారులు ముందస్తుగానే చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావని పలువురు ఎద్దేవ చేశారు.

# మహారాష్ట్రలోని వార్ధాలో "ఆపరేషన్ హింటర్‌ల్యాండ్ బ్రూ" కింద మాదకద్రవ్యాల అక్రమ ఫ్యాక్టరీని ధ్వంసం చేసిన డీఆర్ఐ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: మహారాష్ట్రలోని వార్ధాలో ఒక రహస్య మాదకద్రవ్య తయారీ కేంద్రాన్ని "ఆపరేషన్ హింటర్ ల్యాండ్ బ్రూ" కింద డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా దాదాపు రూ.192 కోట్ల విలువైన 128 కిలోల మెఫెడ్రోన్ సహా 245 కిలోల ప్రాథమిక రసాయనాలు, ముడి పదార్థంతోపాటు పూర్తి ప్రాసెసింగ్ సరంజామాను స్వాధీనం చేసుకున్నారు.

నిర్దిష్ట నిఘా సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు పకడ్బందీ రహస్య ప్రణాళికను రూపొందించారు. తదనుగుణంగా వార్ధా నుంచి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలోగల కరంజా (ఘాడ్జ్)లో మారుమూల, పొదలతో కప్పబడిన ప్రాంతంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్తి స్థాయిలో పనిచేస్తున్న సింథటిక్ డ్రగ్ ప్రాసెసింగ్ సరంజామాను కనుగొన్నారు. ఇందులో తాత్కాలిక రియాక్టర్లు, పాత్రలు, మెఫెడ్రోన్ అక్రమ తయారీకి వాడే ఇతర పరికరాలు కూడా ఉన్నాయి. ఇక్కడ స్వాధీనం చేసుకున్న వాటిలో తుది ఉత్పత్తితోపాటు దాని సంశ్లేషణకు వినియోగించే ప్రాథమిక రసాయనాలున్నాయి.

కొందరు వ్యక్తులు ఈ అక్రమ కర్మాగారాన్ని గ్రామీణ నేపథ్యంలో కలిసిపోయేలా, ఆనవాళ్లు కనిపించకుండా రహస్యంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. బాగా దట్టమైన పొదల్లో తాత్కాలిక, మాడ్యులర్ తరహాలో ఎవరికీ అంతుచిక్కని రీతిలో మత్తుమందు తయారీ యూనిట్‌ను నిర్మించారు.

ఈ ఫ్యాక్టరీకి ఫైనాన్షియర్, రసాయన శాస్త్రవేత్తగా వ్యవహరించిన సూత్రధారి సహా అతని ఇద్దరు అనుచరులను అరెస్టు చేశారు.

ఈ ముగ్గురూ మెఫెడ్రోన్ తయారీ, పంపిణీ నెట్‌వర్క్‌లో చురుకైన పాత్ర పోషించినట్లు తేలింది. వీరిని 'ఎన్‌డీపీఎస్' చట్టం-1985లోని నిబంధనల కింద అరెస్టు చేశారు.

ప్రస్తుత ఆపరేషన్‌తో ఈ ఏడాది ఇప్పటిదాకా నిఘా-ఆధారిత చర్యల ద్వారా 5 రహస్య మాదకద్రవ్య తయారీ యూనిట్లను 'డీఆర్ఐ' ధ్వంసం చేసింది. నిరంతర నిఘా, కార్యాచరణ నైపుణ్యం, మాదకద్రవ్య విముక్త భారత్ అభియాన్‌పై ప్రభుత్వ నిబద్ధతను చాటే కార్యకలాపాల ద్వారా మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల ముప్పు నుంచి 'డీఆర్ఐ' ఈ విధంగా పౌరులను రక్షిస్తోంది.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

## -సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్
## -మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



విజయవాడ డిసెంబర్ 11:: ప్రజల కష్టాలు తీర్చడంతో పాటు ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రతివారం క్రమం తప్పకుండా 'ప్రజాదర్బారు'ను నిర్వహిస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.

విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించారు. దాదాపు 500 మంది అర్జీలు సమర్పించారు. స్థానిక ఎమ్మెల్యే స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి తక్షణ పరిష్కారానికి అధి కారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు వ్యయప్రయాసలకోర్చి నిత్యం కార్యాలయాల చుట్టూ తిరగకుండా నియోజకవర్గ స్థాయితో పాటు ఎక్కడికక్కడ మండల కేంద్రాల్లో తమ సమస్యలు తెలియజేసే అవకాశాన్ని పీజీఆర్ఎస్ కార్య క్రమాలు కల్పిస్తున్నాయన్నారు. ఇందులో జిల్లా అధికారులను సైతం భాగస్వామ్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇప్పటికే రెడ్డిగూడెం, మైలవరం, జి.కొండూరు మండలాల్లో ప్రజాదర్బారు కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి నిమిషంలో పెరిగిన వేగం, అద్భుతమైన పనితీరు: వక్ఫ్ బోర్డులు నెమ్మదిగా ప్రారంభించినప్పటికీ, భారీగా అప్‌లోడ్‌లను సమర్థవంతంగా నిర్వహించిన యూఎంఈఈడీ పోర్టల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: యూఎంఈఈడీ పోర్టల్ 2025 జూన్ 6న ప్రారంభమైనప్పటి నుంచి డేటాను అప్‌లోడ్ చేసేందుకు శిక్షణ ఇవ్వటానికి, సిద్ధం చేయటానికి వక్ఫ్ బోర్డుతో కలిసి మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అలుపెరుగని కృషి చేసింది. అన్ని రాష్ట్రాలు, యూటీల్లో ఏడు జోనల్ సమీక్షా-శిక్షణా సమావేశాలను నిర్వహించింది. సామర్థ్య నిర్మాణానికి 30 రాష్ట్రాలు, యూటీలు.. 32 వక్ఫ్ బోర్డులకు దాదాపు రూ.10 కోట్లకు పైగా నిధులను విడతలవారీగా విడుదల చేసింది. హెల్ప్‌లైన్ మద్దతు, వీసీ ఆధారిత శిక్షణ తరగతులు, మాస్టర్ ట్రైనర్ వర్క్‌షాప్ లను కూడా నిర్వహించింది. విస్తృత ప్రయత్నాలు చేసినప్పటికీ ఆరునెలల సమయంలో మొదటి నాలుగు నెలలను వక్ఫ్ బోర్డులు ఉపయోగించుకోలేకపోయాయి. పోర్టల్‌లో 2.42 లక్షలకు పైగా ఆస్తుల వివరాలను నమోదు చేశాక, నవంబర్‌లో వారు క్రియాశీలకంగా మారారు.

జూన్‌లో కేవలం 11 అప్‌లోడ్‌లు కాగా, జూలైలో 50, ఆగస్టులో 822, సెప్టెంబర్‌లో 4,000కు పైగా అప్‌లోడ్‌లు జరిగాయి. ప్రారంభంలో ఈ ప్రక్రియను బోర్డులు ఎంత సాధారణంగా పరిగణించాయో ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతమున్న ఆస్తులను యూఎంఈఈడీ పోర్టల్‌లో అప్‌లోడ్‌లను చేయటంలో వక్ఫ్ బోర్డుల ప్రాధాన్యతను అర్థం చేసుకునేందుకు కింద ఉన్న పట్టిక వివరణాత్మకంగా ఉంటుంది.

# తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన శ్రీ వీ సోమన్న

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:న్యూఢిల్లీలోని రైల్ భవన్ నుంచి తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్‌ను కేంద్ర రైల్వే, జలశక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ వీ సోమన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రోజు ప్రారంభించారు.

తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభంతో నాలుగు రాష్ట్రాలు- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో రైలు సౌకర్యం గణనీయంగా మెరుగుపడి, దూర ప్రాంతాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా ప్రాంతం నుంచి షిర్డీ చేరుకొనేలా భక్తుల కోసం ప్రారంభించిన మొదటి రైలు. భారత్‌లో రెండు ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రాలైన తిరుపతి, షిర్డీలను నేరుగా అనుసంధానించడం ద్వారా భక్తులకు సౌకర్యాలను మెరుగుపరిచింది.

ఈ కొత్త రైలు.. ఆధ్యాత్మిక పర్యాటకాన్ని పెంపొందిస్తుందని, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తుందని, ప్రాంతీయాభివృద్ధికి తోడ్పడుతుందని అంచనా వేస్తున్నారు. అదనంగా ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, ఎలాంటి అవరోధాలు లేని అంతరాష్ట్ర ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుంది. అలాగే భక్తులకు యాత్రానుభవాన్ని మెరుగుపరుస్తుంది. వారానికోసారి నడిచే ఈ రైలు ఇరువైపులా దాదాపు 30 గంటల ప్రయాణించి.. భక్తులకు ప్రయాణ సౌలభ్యాన్ని అందిస్తుంది.

తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమవడం నాలుగు రాష్ట్రాల భక్తులకు చరిత్రాత్మక రోజని శ్రీ వీ సోమన్న అన్నారు. భారతీయ రైల్వేలు రవాణా మాధ్యమంగా మాత్రమే తన పరిధిని పరిమితం చేసుకోలేదని, ప్రాంతాలను, సంస్కృతులను అనుసంధానిస్తూ.. దేశానికి జీవనాడిగా పనిచేస్తున్నాయని తెలియజేశారు.తిరుపతి, షిర్డీ లను నేరుగా అనుసంధానించే ఈ రైలు నెల్లూరు, గుంటూరు, సికింద్రాబాద్, బీదర్, మన్మాడ్ సహా 31 ముఖ్యమైన స్టాపుల్లో ఆగుతుందని శ్రీ వీ సోమన్న తెలిపారు. ఈ మార్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని, రవాణా సదుపాయాన్ని, ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, సికింద్రాబాద్‌కు నేరుగా ప్రయాణ సౌకర్యాన్ని ఈ రైలు అందిస్తుంది. వీటితో పాటుగా, ప్రముఖ శైవ క్షేత్రం పర్లి వైజనాథ్‌ను కూడా కలుపుతుంది.

2014 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే మౌలిక వసతులు గణనీయంగా అభివృద్ధి చెందాయని కేంద్ర మంత్రి అన్నారు. 2009 -14 మధ్య కాలంలో ఏపీ, తెలంగాణల సరాసరి రైలు బడ్జెట్ రూ.886 కోట్లు ఉండగా, 2025-26 నాటికి రూ. 9,417 కోట్లకు అంటే పదకొండు రెట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల విలువ రూ. 93,000 కోట్లకు పైగా ఉంది. 2014 నుంచి, 100 శాతం విద్యుద్దీకరణ పూర్తయిన 1,580 కి.మీ.ల రైల్వే ట్రాకులను ఆంధ్రప్రదేశ్ జోడించింది. ఈ రాష్ట్రంలో 73 అమృత్ స్టేషన్లు (రూ.3,125 కోట్లు) ఉన్నాయి. 800 ఫ్లైఓవర్లను, బ్రిడ్జిలను నిర్మించామని, 110 లిఫ్టులు, 40 ఎస్కలేటర్లను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. వీటితో పాటుగా 16 వందే భారత్ (8 జతలు), 6 అమృత్ భారత్ (3 జతలు) రైలు సర్వీసులను ప్రారంభించామని వెల్లడించారు.

తిరుపతిలో రూ. 312 కోట్ల విలువైన అమృత్ స్టేషన్‌తో సహా వివిధ ప్రాజెక్టులను భారతీయ రైల్వే చేపడుతోందని వీ సోమన్న వెల్లడించారు. పనులు జరుగుతున్న ప్రాజెక్టుల్లో రూ.1,215 కోట్ల విలువైన 105 కి.మీ.ల తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్, రూ. 875 కోట్ల వ్యయంతో 83 కి.మీ.ల గూడూరు-రేణిగుంట మూడో లైను, రూ.5,900 కోట్ల వ్యయంతో 310 కి.మీ.ల నడికుడి-శ్రీకాళహస్తి కొత్త లైను ఉన్నాయి. అదనంగా రూ. 6,235 కోట్ల ఖర్చయ్యే 287 కి.మీ.ల విజయవాడ-గూడూరు మూడో లైను, రూ. 490 కోట్ల విలువైన 25 కి.మీ.ల ఏర్పేడు-పూడి బైపాస్ లైన్ పనులు కొనసాగుతున్నాయి.

# దేశవ్యాప్తంగా చిన్న తరహా పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి డిజిటలీకరణను ప్రోత్సహించడానికి అనేక పథకాలను అమలు చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:దేశవ్యాప్తంగా చిన్న తరహా పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి, డిజిటలీకరణను ప్రోత్సహించడానికి వివిధ పథకాలను సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. వాటిలో ఎంఎస్ఈ-క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం (కామన్ ఫెసిలిటీ కేంద్రాలు), టూల్ రూంలు/టెక్నాలజీ కేంద్రాలు, సూక్ష్మ, చిన్న పరిశ్రమలు (ఎంఎస్ఈ)- గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ ఫైనాన్సింగ్ ఫర్ ట్రాన్స్ఫర్మేషన్ (గిఫ్ట్) పథకం, ఎంఎస్ఎంఈ ఛాంపియన్ పథకం ఉన్నాయి. ఇవి ఎంఎస్ఎంఈల్లో ఆధునీకరణ, నైపుణ్యం- నాణ్యతాభివృద్ధి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం, హరిత సాంకేతికత స్వీకరణను, పోటీతత్వాన్ని పెంచడానికి తోడ్పడతాయి. ఉద్యమ్ పోర్టల్, ఎంఎస్ఎంఈ ఛాంపియన్స్ పోర్టల్, గవర్నమెంట్ ఈ-మార్కెట్ ప్లేస్ (జీఈఎం), ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ (టీఆర్ఈడీఎస్), ఎంఎస్ఎంఈ మార్ట్, ఎంఎస్ఎంఈ సంబంధ్, ఆన్‌లైన్ వివాద పరిష్కార (ఓడీఆర్) పోర్టల్ లాంటి కార్యక్రమాల ద్వారా డిజిటలీకరణను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. వీటి ద్వారా డిజిటల్ రిజిస్ట్రేషన్లు, ఆన్‌లైన్ సేకరణ, ఈ-మార్కెట్ సౌలభ్యం, రుణాల స్వీకరణ, ఫిర్యాదుల పరిష్కారం తదితర సేవలకు వీలు కల్పించి దేశ వ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఈలకు సహకారం అందిస్తుంది.

దేశ వ్యాప్తంగా 20 కొత్త టెక్నాలజీ కేంద్రాలు (టీసీలు), 100 ఎక్స్‌టెన్షన్ కేంద్రాలు (ఈసీలు) ఏర్పాటు చేయడానికి 'కొత్త టెక్నాలజీ కేంద్రాలు/విస్తరణ కేంద్రాల స్థాపన' అనే పథకాన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ) అమలు చేస్తుంది. దీని ద్వారా ఎంఎస్ఎంఈల ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా.. సాంకేతికత, నైపుణ్యమున్న మానవ వనరులు, మార్గదర్శక సేవలకు సంబంధించిన పరిష్కారాలను అందించడానికి టీసీల భౌగోళిక పరిధిని విస్తరించడమే దీని లక్ష్యం. ఇది క్షేత్రస్థాయిలో ఎంఎస్ఎంఈల మధ్య పోటీతత్వాన్ని, లాభదాయకతను పెంచుతుంది. ఈ పథకం ద్వారా ఆకాంక్షాత్మక జిల్లాలైన గయ (బీహార్), బొకారో (జార్ఖండ్)లోని రెండు ప్రాంతాలతో సహా 20 ప్రదేశాల్లో కొత్త టెక్నాలజీ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఆమోదం లభించింది.

క్షేత్ర స్థాయిలో ఉన్న ఎంఎస్ఎంఈ అభివృద్ధి-సౌలభ్య కార్యాలయాలు, ఎంఎస్ఎంఈ టెక్నాలజీ కేంద్రాలు, ఎంఎస్ఎంఈ పరీక్షా కేంద్రాల్లో 65 ఎగుమతుల సౌలభ్య కేంద్రాలు (ఈఎఫ్‌సీ)లను ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఎగుమతుల్లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను పెంపొందించేందుకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని, మద్దతును ఎంఎస్ఎంఈలకు అందించడమే దీని లక్ష్యం.

లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సమాచారాన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే లిఖితపూర్వకంగా అందించారు.

# యునెస్కో అమూర్త సాంస్కృతిక వారసత్వ జాబితాలో దీపావళి.. స్వాగతించిన ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్


న్యూఢిల్లీ, డిసెంబర్ 11:అమూర్త సాంస్కృతిక వారసత్వ జాబితాలో దీపావళిని చేర్చాలని యునెస్కో నిర్ణయించినందుకు ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రపంచ గుర్తింపునకు భారతీయులందరూ ఎంతో గర్వపడతారని ఆయన అన్నారు.

సామాజిక మాధ్యమంలో ఉపరాష్ట్రపతి ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, దీపావళి ఒక పండుగ మాత్రమే కాదు, అది దేశాన్ని ఏకతాటి మీద నిలిపే సందర్భం.. యావత్తు ప్రపంచంలో సంబురాలు మారుమోగే ఒక నాగరికతా మహోత్సవం ఈ పండుగ అని స్పష్టం చేశారు. ఈ పర్వదినం భారత బహుళ సాంస్కృతికవాదాన్నీ, వైవిధ్యాన్ని, సామాజిక ఐకమత్యాన్నీ కళ్లకు కడుతుంది. దీంతో పాటు ఆశ, సద్భావన, చీకటిపై వెలుగూ, అధర్మంపై ధర్మమూ గెలిచితీరతాయనే శాశ్వత సందేశాన్ని కూడా దీపావళి అందిస్తోందని ఆయన అన్నారు.ఈ గౌరవాన్ని భారతదేశ సుసంపన్న సాంస్కృతిక వారసత్వం, మానవాళికి అందిస్తున్న చిరస్థాయి సందేశమని శ్రీ సి.పి. రాధా కృష్ణన్ వర్ణిస్తూ, పౌరులకు హృదయపూర్వక అభినందనలను తెలియజేశారు.



# పండుగ వాతావరణంలో మొదటి విడత ఎన్నికలు

## ఇంద్రవెల్లి మండలంలో 66.94% పోలింగ్ నమోదు




ఆదిలాబాద్, డిసెంబర్ 11:ఇంద్రవెల్లి మండలంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు పండుగ వాతావరణంలో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షణలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు సాగాయి.

మొత్తం 66.94% పోలింగ్ నమోదైంది. మండలంలో ఉన్న 29 గ్రామపంచాయతీలలో హార్కపూర్ తండా అత్యధికంగా 87% పోలింగ్ నమోదు చేయగా, అత్యల్పంగా ఇంద్రవెల్లి 'బి'లో 67.74% పోలింగ్ నమోదైంది.

మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు చెందిన మొత్తం 29,648 మంది ఓటర్లలో 19,846 మంది తమ ఓటు హక్కును వినియోగించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు త్రాగు నీరు, వీల్‌చైర్లను ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారు.

# పెన్షనర్ల హక్కులు కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : సుధాకర్



నల్గొండ, డిసెంబర్ 11:విశ్రాంత ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాసున్నాయని, దీంతో పెన్షనర్ల పరిస్థితి దీనంగా మారిందని జాతీయ పెన్షనర్ల సంఘ సెక్రటరీ జనరల్ సుధాకర్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంవత్సరం మార్చి పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన పెన్షన్ నిబంధనలను సవరిస్తూ పెన్షనర్లపై పూర్తి అధికారం ప్రభుత్వాలు తీసుకునే విధంగా చట్టాన్ని తీసుకు వచ్చిందని దీనిని వ్యతిరేకిస్తూ జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సహకారంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు తమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటుందని విమర్శించారు

విశ్రాంత ఉద్యోగులందరికీ ప్రభుత్వం ఉచిత నగదు రహిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. 2024 మార్చి నుండి నేటి వరకు రిటైర్ అయిన ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యులందరి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం జాతీయ పెన్షనర్ల సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య కోదాడ యూనిట్ సంఘం సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ కోదాడ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు, రాజేంద్ర బాబు, లింగన్న, ప్రభాకర్, పొట్ట జగన్‌మోహన్, జానయ్య, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, భ్రమరాంబా, శోభ, నరసయ్య పాల్గొన్నారు.

# భారత జలాల్లోకి పాక్ బోటు.. స్వాధీనం చేసుకున్న కోస్ట్ గార్డ్




అహ్మదాబాద్, డిసెంబర్ 11: పాకిస్థాన్‌కు చెందిన బోటు భారత జలాల్లోకి ప్రవేశించింది. దీంతో కోస్ట్ గార్డ్ రంగంలోకి దిగింది. షిప్ ద్వారా అడ్డుకున్నది. పాక్ బోటును స్వాధీనం చేసుకున్నది. అందులో ఉన్న 11 మందిని అదుపులోకి తీసుకున్నది. గుజరాత్ తీరంలోని సముద్ర జలాల్లో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 10న పాకిస్థాన్‌కు చెందిన మత్స్యకారుల పడవ భారత సముద్ర జలాల్లోకి ప్రవేశించింది. భారత తీర రక్షక దళం దీని గుర్తించింది. కోస్ట్ గార్డ్ సిబ్బంది ఒక నౌకలో అక్కడకు చేరుకున్నారు. పాక్ బోటును అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న 11 మంది పాక్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు కోసం జఖావ్ మెరైన్ పోలీసులకు వారిని అప్పగించినట్లు గుజరాత్ రక్షణ శాఖ పీఆర్వో వింగ్ కమాండర్ అభిషేక్ కుమార్ తివారీ తెలిపారు.

కాగా, ఇండియన్ కోస్ట్ గార్డ్ కూడా దీనిని ధృవీకరించింది. అచంచలమైన అప్రమత్త, సముద్ర సరిహద్దులను రక్షించడానికి, అంతర్జాతీయ సముద్ర చట్టం పర్యవేక్షణలో భారత్ దృఢ సంకల్పాన్ని తమ చర్య ప్రతిబింబిస్తున్నట్లు పేర్కొంది. అవిశ్రాంత నిఘా, చురుకైన ఆపరేషన్ సముద్ర భద్రతా వ్యూహానికి పునాది అని వెల్లడించింది.

# మంత్రులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసంతృప్తి

అమరావతి డిసెంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మరోసారి మంత్రులపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఒడిల సమావేశంలో మంత్రుల పని తీరుపై ప్రస్థావన తీసుకొచ్చారు. మంత్రుల పనితీరులో ఎలాంటి మార్పు లేదని, చాలా మందికి తమ శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదని చుర కలంటిం చారు. కేంద్ర నిధులు తీసుకరా వడంతో పాటు వినియో గంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు ఒక్కరోజు ఢిల్లీకి వెళ్లడంలో నష్టం లేదని, ఇకనైనా మంత్రులు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు సూచించారు. కేంద్ర పథకాలను ఏపీకి ఎక్కువగా తీసుకురావాని, అధికారులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నారు. వైసిపి విధానాలతో జనం ఇబ్బందుల పాలయ్యారని గుర్తు చేశారు. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఆంధ్ర అడుగులేస్తోందని, అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయని చంద్రబాబు వివరించారు. Also Read – పాడుబడ్డ భవనంలో యువతి మృతదేహం… పోలీసుల అదుపులో ప్రియుడు Advertisement విశాఖలో ఒక గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతుందని, సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చని తెలియజేశారు. రాజ్యాంగ సవరణ జరిగినప్పుడు, బిజినెస్ రూల్స్ మారిస్తే తప్పేంటని ప్రశ్నించారు.

# దేశభక్తి, అంకితభావం, కర్తవ్య నిష్టలను మేల్కొల్పిన చిరస్మరణీయ సృజన వందేమాతరం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: జాతీయ గేయం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవం సందర్భంగా కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా రాజ్యసభలో ప్రత్యేక చర్చను ప్రారంభించారు.

వందేమాతరం గురించి చర్చించాల్సిన, దాని పట్ల గౌరవ భావాన్ని చాటాల్సిన ఆవశ్యకతను కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా వివరించారు. ఈ గేయాన్ని మొదట రచించిన నాటి ప్రత్యేకంగా అస్తిత్వాన్ని చాటుకుంటోంది. స్వాతంత్రోద్యమానికి ముందుకు నడిపింది. నేటికీ అదే స్ఫూర్తితో కొనసాగుతోంది. అలాగే భారత్ నిజంగా గొప్ప దేశంగా ఆవిర్భవించే 2047లోనూ నిలిచి ఉంటుంది. భరతమాత సేవపై అంకితభావం, ఆమెపై భక్తి భావన, కర్తవ్య నిష్ఠలను జాగరూకం చేసే చిరస్మరణీయ సృజన వందేమాతరం. పశ్చిమ బెంగాల్‌లో జరగబోతున్న ఎన్నికలతో దీనిని ముడిపెట్టడం ద్వారా వందేమాతరం కీర్తిని తక్కువ చేయడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. వందేమాతరం ఎప్పుడూ పశ్చిమ బెంగాలుకో, భారత్‌కో మాత్రమే పరిమితం కాలేదనీ, స్వాతంత్ర్యాన్ని ప్రేమించేవారు ప్రపంచంలో ఎక్కడున్నా.. వారు తమ రహస్య సమావేశాల్లోనూ వందేమాతరాన్ని ఆలపించే వారని శ్రీ అమిత్ షా చెప్పారు. ఈ రోజుకూ దేశం కోసం ప్రాణమిచ్చేందుకు వెనుకాడని సరిహద్దులో సైనికుడైనా, అంతర్గత భద్రత విధుల్లో ఉన్న పోలీసు జవానయినా.. వందేమాతరమే వారికి మంత్రప్రదం.

వందేమాతరం గేయం స్వాతంత్ర్య ప్రకటనగా, స్వతంత్రోద్యమానికి ప్రేరణగా, భరతమాతను బానిసత్వ సంకెళ్ల నుంచి విముక్తి చేసిన శక్తిగా మారిందని శ్రీ అమిత్ షా అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన భారత అమరవీరులు.. పునర్జన్మను పొంది, అప్పుడు కూడా భరత మాత కోసమే జీవితాన్ని సమర్పించేలా ప్రేరేపించేది వందేమాతరమే అన్నారు. ఎందరో ఆలోచనాపరులు, రుషులు వందేమాతరం నుంచి స్ఫూర్తిని పొంది.. అత్యంత ప్రాచీన చరిత్ర ఉన్న ఈ దేశాన్ని చిరతరమైన దాని సాంస్కృతిక మార్గంలో శతాబ్దాలుగా నడిపిస్తున్నారు. పార్లమెంటు ఉభయసభల్లో వందేమాతరంపై చర్చిస్తున్నాం, దాన్ని శ్లాఘిస్తున్నాం. మన పిల్లలు, యువత, భావి తరాలు వందేమాతర ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకుని.. దేశ పునరుజ్జీవం, పునర్నిర్మాణానికి పునాదులు వేసేలా ఈ వేడుక సహాయపడుతుందని శ్రీ అమిత్ షా అన్నారు.

బంకించంద్ర చటోపాధ్యాయ రచించిన వందేమాతర గేయం మొదటిసారిగా 1875 నవంబరు 7న ప్రజల్లోకి వచ్చిందని కేంద్ర హోం మంత్రి చెప్పారు. అనతికాలంలోనే దేశభక్తికీ, త్యాగనిరతికీ, జాతీయతా చేతనకు ప్రతీకగా వందేమాతరం ఆవిర్భవిం చిందన్నారు. మన స్వాతంత్ర్యోద్యమానికి ఇది మార్గం సుగమం చేసిందన్నారు. వందేమాతర రచన జరిగిన నేపథ్యాన్ని మనం తప్పక గుర్తుంచుకోవాలన్నారు. దేశ సంస్కృతినీ, చరిత్రనూ ధ్వంసం చేసిన శతాబ్దాల ఇస్లామిక్ దండయాత్రలు, అనంతరం కొత్త నాగరికతనూ సంస్కృతినీ మనపై రుద్దేందుకు ప్రయత్నించిన బ్రిటిష్ పరిపాలనల నేపథ్యంలో వందేమాతర సృజన జరిగిందని ఆయన వివరించారు. అలాంటి సమయంలో బంకిం బాబు వందేమాతరాన్ని రచించారని కొనియాడారు. మన ప్రాచీన నాగరికతను, సాంస్కృతిక జాతీయవాద భావనను, మాతృభూమిని దేవతగా పూజించే మన చిరతర సంప్రదాయాన్ని బంకించంద్ర చటోపాధ్యాయ చాలా సూక్ష్మంగా పునరుద్ధరించి, నిలబెట్టారని శ్రీ అమిత్ షా అన్నారు. నాటి ప్రభుత్వం దాన్ని అణచివేయడానికి యత్నించింది. వందేమాతర గానంపై నిషేధాలు విధించింది. వందేమాతరమని నినదించిన వారిని హింసించి జైలులో పెట్టింది. అయినప్పటికీ ఈ నిషేధాలన్నింటినీ అధిగమించి, ఎలాంటి వ్యవస్థీకృత ప్రచారమూ లేకుండా.. ఆ గేయం ప్రతి హృదయాన్నీ తాకింది. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వ్యాపించింది. భారత సంస్కృతిని గౌరవించే ప్రతి ఒక్కరికీ వందేమాతరం పునరుజ్జీవనోద్యమ మంత్రంగా మారిందని ఆయన అన్నారు.

దేశం వలస పాలనలో మగ్గిపోతున్న సమయంలో అనేక ఆలయాలు, విశ్వవిద్యాలయాలు, కళా కేంద్రాలు, వ్యవసాయం, విద్యావ్యవస్థలు ధ్వంసమయ్యాయనీ, కానీ ప్రజల మనస్సుల్లోంచి మన సాంస్కృతిక అస్తిత్వాన్ని ఎవరూ తుడిచిపెట్ట లేకపోయారనీ శ్రీ అమిత్ షా అన్నారు. ఆ సమయంలో ఆ స్ఫూర్తిని జాగరూకం చేసి, పునర్వ్యవస్థీకరించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందనీ, సరిగ్గా అప్పుడే బంకిం బాబు వందేమాతరం రచించారని చెప్పారు. బ్రిటిష్ వారు గానీ, వారి నాగరికతను అంగీకరించిన వారు గానీ దానిని ఆపలేకపోయారు. స్వీయ దైవిక శక్తిని మరచిన జాతిని వందేమాతరం మేల్కొలిపిందని ఆయన వ్యాఖ్యానించారు. వందేమాతరం దేశ ఆత్మను పునరుజ్జీవింపజేసింది. వందేమాతరాన్ని భారత దేశ పునరుజ్జీవన మంత్రంగా మహర్షి అరబిందో అభివర్ణించారు. వందేమాతరం ఘనతను ఈ ప్రకటన ప్రతిబింబిస్తుంది. వందేమాతరంపై శ్రీ అరబిందుడి ఆత్మీయ భావన ప్రతి భారతీయుడికీ స్ఫూర్తిదాయకంగా, స్వతంత్రతా మంత్రంగా మారిందని శ్రీ అమిత్ షా అన్నారు.

మొత్తం ప్రపంచంలో మన దేశం ప్రత్యేకమైందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అన్నారు. సంస్కృతే సరిహద్దులను నిర్దేశించే ఏకైక దేశం భారత్ అని, ఆ సంస్కృతే భారత్‌ను కలిపి ఉంచిందని అన్నారు. వలస పాలన కాలంలో సాంస్కృతిక జాతీయవాద భావనను మేల్కొల్పింది బంకించంద్ర చటోపాధ్యాయ. మన దేశాన్ని ఏకతాటిపై నిలిపే మంత్రం మన సంస్కృతి అని, సాంస్కృతిక జాతీయవాద సూత్రాన్ని మొదటిసారి దృఢంగా చాటిన విజయనాదం వందేమాతరమని ఆయన వ్యాఖ్యానించారు. నేడు దేశం మొత్తం సాంస్కృతిక జాతీయవాద భావనను అందిపుచ్చుకుని ముందుకు సాగుతోందని శ్రీ అమిత్ షా అన్నారు. భారత్ మనకు కేవలం ఒక భూభాగం మాత్రమే కాదనీ.. అది మాతృ స్వరూపమని, ఆమెను భక్తితో స్తుతిస్తామని హోం మంత్రి వ్యాఖ్యానించారు. వందేమాతరమంటే కచ్చితంగా భక్తిని ఆ విధంగా వ్యక్తీకరించడమే. వందేమాతరం కూర్పులో భరత మాత భావనను అమితమైన భావోద్వేగాలతో వర్ణించారు. నీటిని, పండ్లను, సంపదను ప్రసాదించే దేవతగా ఆమెను చిత్రీకరించారు. పుష్పాలంకృతగా, హృదయానికీ మనస్సుకూ ఆహ్లాదాన్ని ప్రసాదించే ఆమెను సరస్వతి, లక్ష్మి, దుర్గా స్వరూపంగా వందేమాతర గేయం వర్ణించింది. మొత్తంగా భరతమాత కృప, ఆరాధన వల్లే మనం శ్రేయస్సు, భద్రత, జ్ఞానం, పురోగతులను సాధించగలమని ఆయన అన్నారు. భరతమాత, ఈ పవిత్ర క్షేత్రాల కృప వల్లే... దుర్గమ్మ శౌర్యం, లక్ష్మి సమృద్ధి, సరస్వతీ మేధలను మనం పొందగలమనీ.. అందుకే ఆమెకు మనం పదేపదే భక్తితో నమస్కరించాలని అన్నారు.

నాగరిక జీవన విధానానికి ప్రాతిపదికలైన మన అస్తిత్వాన్నీ, భాషనూ అందించి.. మన జీవితాలను ఉన్నతీకరించుకునే అవకాశాన్ని మాతృభూమి మనకిస్తుందని శ్రీ అమిత్ షా అన్నారు. మాతృభూమి కన్నా గొప్పది ఏదీ లేదని, చిరతరమైన ఈ భావనను బంకించంద్ర చటర్జీ పునరుజ్జీవింపజేశారని ఆయన అన్నారు. వలస పాలన చీకటి యుగంలో వందేమాతరం కాంతిపుంజమై వెలుగులు ప్రసరించింది. ప్రజలు బానిస మనస్తత్వాన్ని విడనాడేలా చేసి, స్వరాజ్య సాధన స్ఫూర్తిని వారిలో రగిలించింది. స్వాతంత్ర్యోద్యమ సమయంలో.. మన సమరయోధులు అమరులవుతూ చివరిగా నినదించినదీ 'వందే మాతర'మే. 1907లో మహర్షి అరబిందో సంపాదకత్వంలో కలకత్తాలో వందేమాతరం అనే ఆంగ్ల వార్తాపత్రిక ప్రారంభమైందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం దానిని అత్యంత ప్రమాదకరమైన జాతీయవాద పత్రికగా పరిగణించి, శ్రీ అరబిందోపై దేశద్రోహం అభియోగం మోపి, ఆయనకు శిక్ష విధించింది.

1896లో గురుదేవులు ఠాగూర్ తొలిసారిగా కాంగ్రెస్ సమావేశంలో బహిరంగంగా వందేమాతరం పాడారని, 1905లో వారణాసి సమావేశంలో మహాకవయిత్రి సరళాదేవి చౌధురాణి సంపూర్ణ వందేమాతరాన్ని ఆలపించారని కేంద్ర హోం మంత్రి తెలిపారు. 1947 ఆగస్టు 15న ఉదయం 6:30 గంటలకు దేశం స్వతంత్రమైన వేళ.. సర్దార్ పటేల్ అభ్యర్థన మేరకు పండిట్ ఓంకార్‌నాథ్ ఠాకూర్ తన మధుర స్వరంతో ఆలిండియా రేడియోలో వందేమాతరాన్ని ఆలపించారు. ఇది యావద్దేశాన్ని కదిలించింది. 1950 జనవరి 24న రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశంలో.. జాతీయ గీతంతో సమాన గౌరవాన్నిస్తూ జాతీయ గేయంగా వందేమాతరాన్ని ప్రకటించారని శ్రీ అమిత్ షా తెలిపారు.

వందేమాతరంపై చర్చలను తప్పించుకునే ధోరణి కొత్తదేమీ కాదని శ్రీ అమిత్ షా అన్నారు. 1925లో వందేమాతర స్వర్ణోత్సవ వేళ.. నాటి ప్రధాన రాజకీయ పార్టీ నాయకుడు వందేమాతరాన్ని చీల్చేసి బుజ్జగింపులు మొదలుపెట్టి ఉండకపోతే దేశ విభజన జరిగేది కాదన్నారు. 50వ వార్షికోత్సవ సమయంలోనే వందేమాతరంపై పరిమితులను విధించి సంతుష్టీకరణ రాజకీయాలు మొదలుపెట్టారని, అంతిమంగా అది దేశ విభజనకు దారితీసిందని విమర్శించారు. బుజ్జగింపు విధానాలతో వందేమాతరాన్ని రెండు భాగాలుగా విభజించి ఉండకపోతే.. దేశం విడిపోయి ఉండేది కాదన్నారు. వందేమాతరానికి వందేళ్లు నిండిన వేళ.. ఆ నినాదం చేసిన వారందరినీ నాటి ప్రధాని జైలుపాలు చేశారని శ్రీ అమిత్ షా చెప్పారు. ఆ కాలంలో దేశంలో ఎమర్జెన్సీ విధించారనీ.. లక్షలాది ప్రతిపక్ష సభ్యులు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు జైలు శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో వార్త పత్రికల కార్యాలయాలకు ఏ కారణమూ లేకుండానే తాళాలు వేశారని కేంద్ర హోంమంత్రి తెలిపారు. ఆలిండియా రేడియోలో కిషోర్ కుమార్ స్వరాన్ని వినిపించేందుకు కూడా అనుమతించలేదని, లతాజీ గాత్రంలో యుగళగీతాలను మాత్రమే ప్రసారం చేశారని విమర్శించారు. వందేమాతరానికి వందేళ్లు నిండిన సమయంలో నిజానికి దేశం మొత్తం బంధీగా ఉందన్నారు. గురుదేవులు శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ వందేమాతర గేయాలాపనతో సమావేశాలను మొదలుపెట్టిన చరిత్ర నేటి ప్రతిపక్షానికి ఉందని, అయితే అదే వందేమాతరంపై ఈ రోజు లోకసభలో చర్చిస్తున్న సమయంలో ఆ పార్టీకి చెందిన ముఖ్య కుటుంబికులంతా గైర్హాజరయ్యారని శ్రీ అమిత్ షా విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షానికి స్వాతంత్ర్య పోరాటం నాటి నుంచి వందేమాతరం పట్ల నరనరాల్లో అమర్యాద, అగౌరవం పేరుకుపోయిందన్న ఆయన.. నేటికీ అదే ధోరణి కొనసాగుతోందన్నారు.

వందేమాతరం గురించి నేడు చర్చించాల్సిన అవసరం లేదని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు లోకసభలో చెప్పారని కేంద్ర హోం, సహకార శాఖా మంత్రి విమర్శించారు. దేశ ఆత్మతో ముడిపడి ఉందని మహాత్మా గాంధీ అభివర్ణించిన.. 'రాష్ట్రధర్మ'లో దేశభక్తినీ, కర్తవ్య నిష్టనూ సమగ్రంగా వ్యక్తీకరించిందని బిపిన్ చంద్రపాల్ కొనియాడిన ఈ గేయాన్ని కూడా నేటి ప్రతిపక్షమే విడగొట్టింది. మన స్వాతంత్ర్యోద్యమాన్ని ఉత్తేజితం చేసేలా.. అంతర్జాతీయ స్థాయిలోనూ వందేమాతరం కీలక పాత్ర పోషించిందని శ్రీ అమిత్ షా అన్నారు. వలస పాలన కాలంలో కూడా 1936 నాటి బెర్లిన్ ఒలింపిక్స్‌లో మన హాకీ జట్టు అమితమైన భావోద్వేగంతో వందేమాతరాన్ని ఆలపించి, బంగారు పతకాని సాధించిందని శ్రీ అమిత్ షా చెప్పారు.

సాంస్కృతిక జాతీయవాద భావనే తమ పార్టీకి ప్రాతిపదిక అని కేంద్ర హోం మంత్రి చెప్పారు. పాశ్చాత్య సంస్కృతి ప్రాతిపదికన కాకుండా.. స్వీయ సంస్కృతి, మౌలిక భావనలు దేశ కార్యాచరణకు ఆధారంగా ఉండాలన్న ఆలోచనతోనే తమ పార్టీ ఏర్పడిందని వివరించారు.

ఈ పార్లమెంటులో వందేమాతర గానాన్ని నిలిపేసిన విషయం రికార్డుల్లోనే ఉందని శ్రీ అమిత్ షా అన్నారు. 1992లో ఎంపీ శ్రీ రామ్ నాయక్ స్వల్పకాలిక చర్చ ద్వారా ఈ అంశాన్ని లేవనెత్తి, పార్లమెంటులో వందేమాతరం పాడాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సభ ఆమోదం పొందిన వందేమాతర గేయాన్ని ఈ అత్యున్నత సభలో పాడాల్సిందేనని ఆ సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న శ్రీ లాల్ కృష్ణ అద్వానీ లోకసభ స్పీకర్‌కు గట్టిగా చెప్పారు. అప్పుడే ఏకగ్రీవ అంగీకారంతో 1992లో వందేమాతర గేయాలాపన లోకసభలో తిరిగి ప్రారంభమైంది.

వందేమాతరం గేయాలాపనను మొదలుపెట్టిన సమయంలో కూడా ప్రతిపక్ష కూటమిలోని చాలా మంది సభ్యులు వందేమాతరం పాడబోమని చెప్పినట్టు కేంద్ర హోం, సహకార శాఖా మంత్రి తెలిపారు. వందేమాతర గానం మొదలవడానికి ముందు సభలో కూర్చుని ఉన్న కొంతమంది సభ్యులు.. గేయం మొదలవగానే లేచి నిలబడి బయటకు వెళ్లిపోవడాన్ని తాను గమనించానని కేంద్ర హోం మంత్రి చెప్పారు. అయితే, వందేమాతర గేయాలాపన సమయంలో లేచి నిలబడకుండా ఉన్న సభ్యుడు తమ పార్టీలో ఒక్కడు కూడా లేరని శ్రీ అమిత్ షా స్పష్టం చేశారు.

బంకించంద్ర చటోపాధ్యాయ 130వ వర్ధంతి సందర్భంగా, తపాలా శాఖ ద్వారా ప్రభుత్వం పోస్టల్ స్టాంపును విడుదల చేసిందని, 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించిందని శ్రీ అమిత్ షా తెలిపారు. జాతీయ జెండాను ఎగరేసే సమయంలో వందేమాతరమని నినదించడం మరవొద్దని నాడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజలను కోరిన విషయాన్ని శ్రీ అమిత్ షా గుర్తు చేశారు.

వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని భారత ప్రభుత్వం కూడా నిర్ణయించిందని కేంద్ర హోం మంత్రి తెలిపారు. రాబోయే ఏడాదంతా వందేమాతరానికి స్మారకంగా జరుపుకోవాలని నిర్ణయిస్తూ.. 2025 అక్టోబరు 1న కేబినెట్ తీర్మానం చేసిందని ఆయన చెప్పారు. 2025 అక్టోబరు 24న జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమన్వయ కార్యక్రమాల వివరాలు ఖరారయ్యాయి. 2025 నవంబర్ 7న న్యూఢిల్లీలో భరతమాతకు పుష్పాంజలి ఘటించి ప్రధాన మంత్రి మోదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని శ్రీ అమిత్ షా తెలిపారు. దీని మొదటి దశ నవంబరులో పూర్తవగా.. 2026 జనవరిలో రెండో దశ, 2026 ఆగస్టులో మూడో దశ, 2026 నవంబరులో నాలుగో దశ కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. స్మారక తపాలా స్టాంపునూ, నాణేన్నీ కూడా విడుదల చేసినట్టు కేంద్ర హోం మంత్రి తెలిపారు.

'వందేమాతరం – నాద్ ఏకం రూప్ అనేకం' పేరుతో 75 మంది సంగీతకారులు ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనకు రూపకల్పన చేశారని, కేంద్ర ప్రభుత్వ పిలుపుతో నవంబరు 7న దేశవ్యాప్తంగా ప్రజలు సమష్టిగా వందేమాతరాన్ని ఆలపించారని శ్రీ అమిత్ షా తెలిపారు. వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఒక డాక్యుమెంటరీని రూపొందించినట్టు ఆయన తెలిపారు. ప్రతి జిల్లాలో, తహసీల్‌లో వందేమాతరంపై ప్రదర్శనలను కూడా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అలాగే, కోట్లాది ప్రజలు ఈ ప్రదర్శనను డిజిటల్‌గా వీక్షిస్తారు. ఆలిండియా రేడియో, దూరదర్శన్, ఎఫ్ఎం రేడియో చానళ్లలో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర హోం మంత్రి తెలిపారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) చర్చలు, సమావేశాలను నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. అన్ని భారత రాయబార కార్యాలయాల్లో వందేమాతరం ఆధారంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'వందేమాతరం: మాతృభూమికి వందనం' కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతోంది. దేశభక్తిని ప్రేరేపించే కుడ్యచిత్రాలను, వందేమాతర చరిత్ర తాలూకు వర్ణనలను కూడా హైవేల వెంట ప్రదర్శిస్తారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో ఎల్ఈడీ డిస్‌ప్లేల ద్వారా బహిరంగ ప్రకటనలు చేస్తారు. అంతేకాకుండా వందేమాతరం, బంకించంద్ర చటోపాధ్యాయ జీవితం ఆధారంగా 25 లఘుచిత్రాల నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన వేళ.. అది కోవిడ్ సమయమే అయినప్పటికీ, రెండేళ్లపాటు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' నిర్వహించినట్టు శ్రీ అమిత్ షా తెలిపారు. 1857 నుంచి 1947 వరకు జరిగిన స్వాతంత్ర్య పోరాట వీరగాథను ఈ అమృత్ మహోత్సవ్ ద్వారా దేశ యువతకు పరిచయం చేశాం. చరిత్రలో పేర్లు కూడా నమోదు కాని స్వాతంత్ర్యోద్యమ విస్మృత వీరులెందరినో గుర్తించి.. వారి వివరాలను నమోదు చేశామని, వారి గౌరవార్థం స్మారక చిహ్నాలను నిర్మించామని, దేశవ్యాప్తంగా లెక్కలేనన్ని కార్యక్రమాలను నిర్వహించామని, దేశభక్తి నవ తరంగం ఉవ్వెత్తున ఎగిసేలా సమష్టిగా కృషి చేశామని ఆయన వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యానంతరం మొదటిసారిగా ఇంత విస్తృతమైన కార్యక్రమాలను నిర్వహించామన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం దేశాన్ని చాలా ముందుకు నడిపించిందని కేంద్ర హోం, సహకార శాఖా మంత్రి అన్నారు. మనం మన ప్రజాస్వామ్యాన్ని ఎంతగానో బలోపేతం చేసుకున్నామని, నేడు మన ప్రజాస్వామ్య మూలాలు చాలా బలంగా మారాయని అన్నారు. స్వాతంత్ర్యం సాధించిన 75వ సంవత్సరం నుంచి 100వ సంవత్సరం వరకు ఉన్న సమయానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'అమృత్ కాల్'గా పేరు పెట్టారని శ్రీ అమిత్ షా తెలిపారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' నుంచి స్వాతంత్ర్య శతాబ్ది వరకు కాలాన్ని సవాళ్ల దశగా పరిగణించాలన్న సంకల్పాన్ని ప్రధానమంత్రి దేశ యువతకు అందించారు. స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి మన దేశం ప్రతి రంగంలోనూ ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుంది. ఇది కేవలం ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమో, లేదా ఓ రాజకీయ పార్టీ సంకల్పమో కాదని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది దీనిని కేవలం రాజకీయ నినాదంగా కొట్టిపారేయవచ్చన్న ఆయన.. నిజంగా ఇది 140 కోట్ల భారతీయుల సమష్టి సంకల్పమని, కచ్చితంగా నెరవేరుతుందని స్పష్టం చేశారు. మనం 'అమృత కాల్'ను ఆచరిస్తున్న సమయంలోనే వందేమాతర 150 వార్షికోత్సవం రావడం దైవిక సంకల్పమేనని హోం మంత్రి అన్నారు. ఈ కీలక సమయంలో.. మరోసారి దేశభక్తిని జ్వాలను రగిలిదామని కోరారు. వందేమాతరం ఎన్నటికీ ఔచిత్యాన్ని కోల్పోదని శ్రీ అమిత్ షా అన్నారు. ఆ గేయాన్ని రచించిన సమయంలో దాని ఆవశ్యకత ఎంత ఉందో, నేటికీ అంతే ఉంది. ఆ సమయంలో దేశానికి విముక్తిని ప్రసాదించే చోదక శక్తిగా వందేమాతరం నిలిచిందన్న ఆయన.. ఈ అమృతకాలంలో అది భారత్‌ను అభివృద్ధి చెందిన, గొప్ప దేశంగా తీర్చిదిద్దే విజయనాదంగా మారిందన్నారు.

# కొత్త జిహెచ్ఎంసీ విస్తరణలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పన్నులు పెరుగుతాయి

## – బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



హైస్దేరాబాద్ డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, కీలక గ్రామ పంచాయతీలను జోడించి జిహెచ్ఎంసీని విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం దాదాపు 2,000 చదరపు కిలోమీటర్లకు పెరిగి, మొత్తం 300 వార్డులుగా పునర్విభజన జరుగు తుందని, భారతీయ జనతా పార్టీ ఈ నిర్ణయాన్ని గతంలోనూ, ఇప్పటికీ స్పష్టంగా వ్యతిరేకిస్తోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేసారు. పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ విస్తరణ వెనుక నిజమైన ఉద్దేశం ప్రజా ప్రయోజనం కాదు–రాజకీయ స్వలాభం, మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమే నని ఆరోపించారు.69 లక్షల ఓటర్లు ఉన్న జీహెచ్ఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతిపెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తోంది.కానీ నిజానికి–ఇప్పటికే జీహెచ్ఎంసీలోని అనేక వార్డుల్లో రోడ్లు సరిగా లేవు. సీవరేజ్ సిస్టమ్ లేదు. మౌలిక వసతులు సరిగ్గాలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకముందే, విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయం .ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా కన్వర్ట్ చేయాలనకోవడం మరో పెద్ద అన్యాయం. దీనిపై బిజెపి ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజల అభిప్రాయాలు వినాలని, హియరింగ్స్ నిర్వహించాలని, పబ్లిక్ డొమైన్‌లో పూర్తి వివరాలు ఉంచాలని డిమాండ్ చేశామ న్నారు. కొత్త జిహెచ్ఎంసీ విస్తరణలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పన్నులు పెరుగుతాయి. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక సౌకర్యాలు కూడా సరిగ్గా లేవు. అంతేకాదు.. సామాన్య రైతుల భూములు ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా మారే ప్రమాదం ఉందన్నా రు.హైదరాబాద్ ఒక గొప్ప నగరంగా ఎదగడం అనేది గర్వకారణంగా భావిస్తాం. కానీ ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహిం చకుండా, పబ్లిక్ డొమైన్‌లో వివరాలు షేర్ చేయకుండా ప్రభుత్వం ఈ జీహెచ్ఎంసీ విస్తరణ నిర్ణయం తీసుకోవడం పూర్తిగా తప్పుడు పద్ధతి.కొత్తగా ప్రతిపాదించిన 300 వార్డుల విభజనలో స్పష్టంగా రాజకీయ ప్రయోజనం దాగి ఉంది. విస్తరణను మూడు భాగాలుగా చేస్తూ.. ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వచ్చేలా లైనప్ చేస్తూ.. రాజకీయ ప్రయోజనం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు.కొత్తగా జిహెచ్ఎంసీలో చేర్చబడే ప్రాంతాల ప్రజలు ప్రస్తుతం చెల్లిస్తున్న పన్నులతో పోలిస్తే దాదాపు రెట్టింపు మేరకు పన్నులు చెల్లించాల్సిన పరిస్థితి వస్తోంది. రోడ్లు, నీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు నరిపోకపోయినా పన్నులు మాత్రం నగర స్థాయిలో చెల్లించే పరిస్థితికి తీసుకెళ్లడం అన్యాయం.గతంలో ముఖ్యమంత్రి డల్లాస్ కు వెళ్లి పెట్టుబడులు తీసుకొస్తామని చెప్పారు. డల్లాస్ నుంచి పెట్టుబడులు రాలేదు కాని.. ఇక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి మున్సిపాలిటీల వరకు మొత్తం టాక్స్ స్ట్రక్చర్‌ను మార్చుతూ, ప్రజలపై భారాన్ని భారీగా పెంచడం, పారదర్శకత లేకుండా నిర్ణయాలను తీసుకోవడం– ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.ఈ సందర్భంగా.. హైదరాబాద్ ప్రజలకు మేం విజ్ఞప్తి చేస్తున్నాం..కొత్తగా జిహెచ్ఎంసీలో చేర్చబడుతున్న ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ వారం రోజుల్లో తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ విస్తం ఇసాధారణ విస్తరణ కాదు. ఇది ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి లబ్ధి చేకూర్చే కుట్ర. హైదరాబాద్ ప్రజలు ఈ రాజకీయ కుట్రను తిప్పికొట్టాలని పిలుపుని చ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మజ్లిస్ కు రాజకీయ లబ్ధి చేకూర్చే మాదిరిగానే నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు అదే దారిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. మజ్లిస్ పార్టీ నాయకుల రాజకీయ భవిష్యత్తు బలపడేందుకు మాత్రమే తీసుకున్న నిర్ణయమిది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభల్లో మైబీ ముస్లిం అంటూ చేసిన వ్యాఖ్యల సంగతి అందరికీ తెలుసు. హైదరాబాద్‌ను మజ్లిస్ పార్టీ ఆధీనంలోకి నెట్టడం అన్యాయం.ఇది హిందూ–ముస్లిం సమస్య కాదు. ఇది పూర్తిగా అభివృద్ధి వర్సెస్ అవినీతి–లోపభూయిష్ట పాలన మధ్య జరిగే పోరాటం. అందుకే నగర ప్రజలందరూ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు వ్యతిరేకంగా నిలబడాలి. అందుకే దీనిపై ప్రజలందరూ తప్పనిసరిగా అభ్యంతరాలు వ్యక్తం చేయాలి. మొన్ననే రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్" పేరుతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఎప్పుడూ చెబుతారు.. దేశం ఎదగాలంటే, రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని. ఆ ఆలోచనతో బిజెపి నుంచి కేంద్రమంత్రులు కూడా ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.5,50,000 కోట్ల పెట్టుబడులపై తీవ్రమైన సందేహాలు ఉన్నాయి. ఇందులో కంపెనీలను పరిశీలిస్తే డొల్ల కంపెనీలు కనవడుతున్నాయి. సర్కార్ వెల్లడించిన కంపెనీల జాబితా పరిశీలిస్తే– వాటిలో చాలా సంస్థలకు దేశవ్యాప్తంగా ఎలాంటి గుర్తింపు లేదు. కొన్ని గతంలోనే బ్లాక్‌లిస్ట్ చేయబడిన కంపెనీలు. మరికొన్ని సంస్థలు తమకు ఉన్న మూలధనాన్ని కూడా సమర్థించుకోలేని స్థితిలో ఉన్నాయి.ఇలాంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, గ్లోబల్ సమ్మిట్ ను అతిశయోక్తిగా చూపించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య తప్ప మరొకటి కాదన్నారు.ఇంత భారీ సమ్మిట్ నిర్వహించి కూడా వాస్తవంగా ఎంత పెట్టుబడి వచ్చింది? ఏ కంపెనీ నిజంగా ఎంత ఇన్వెస్ట్ చేస్తోంది? ఆయా కంపెనీల చరిత్రను బయటపెట్టాలి. వీటిపట్ల ప్రభుత్వం నుంచి ఒక్క సరైన సమాధానం ఇవ్వడం లేదు. పారదర్శకత పూర్తిగా గల్లంతైంది.కాబట్టి, తెలంగాణ ప్రజలను మోసవర్చడానికి ప్రయత్నించవద్దు. ఎన్ని కంపెనీలతో అసలు ఒప్పందాలు జరిగాయి, వాటి విలువ ఎంత, అవి నమ్మదగిన సంస్థలేనా.. కాదా..? అనేది రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ అని పేరు పెట్టడం కాదు.. పెట్టుబడులు రావాలి. ప్రచార కార్యక్రమాలు కాదు–ప్రజలకు ప్రయోజనం చేకూరే నిజమైన అభివృద్ధి జరగాలి.మన విద్యార్థులకు, యువతకు ఉద్యోగాలు రావాలంటే నిజమైన కంపెనీలు, నమ్మదగిన పెట్టుబడులు అవసరం. కానీ ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న పని ఏమిటి? ఎక్కడో ఉన్న డొల్ల కంపెనీలతో, తనవాళ్లతో, బంధువులతో కలిసి ఒప్పందాలు కుదుర్చుకుని రూ. 5.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది.భారతీయ జనతా పార్టీకి రాజకీయాలు ముఖ్యం కాదు– ప్రజల అభివృద్ధి ముఖ్యం. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ పాజిటివ్ పాలిటిక్స్, ప్రగతిని తీసుకొచ్చే రాజకీయాలు మీదే నిలుస్తుంది. కానీ కాంగ్రెస్ మాత్రం? కమ్యూనల్, ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తూ, అభివృద్ధి నుండి దృష్టి మళ్లిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గ్లోబల్ సమ్మిట్‌లో పేర్లు చెప్పిన కంపెనీల పూర్తివివరాలు పారదర్శకంగా బయటపెట్టాలి. ఆ కంపెనీల చరిత్ర ఏమిట వాటి మూలధనం ఎంత అవి బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న సంస్థలాప్రజల ముందు నిజాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాం. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే పెద్ద నగరమని చెబుతున్నారు? కానీ ఇటువంటి నకిలీ కంపెనీలతో ఒప్పందాలు చేస్తే హైదరాబాద్ ప్రపంచంలోనే పెద్ద మోసానికి గురైన నగరం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన గురించి మాట్లాడటం చూస్తుంటే.. ఆ విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి బట్టబయలవుతోంది. గతంలోనే జవహర్‌లాల్ నెహ్రూ గారు స్వయంగా పార్లమెంట్‌లో కులగణనకి వ్యతిరేకమని స్పష్టంగా చెప్పిన విషయం రికార్డుల్లో ఉంది. 1931 లో బ్రిటీష్ ప్రభుత్వం చేసిన కులగణన తర్వాత.. స్వాతంత్ర్య భారతంలో దాదాపు 60 సంవత్సరాలు కాంగ్రెస్ పాలన కొనసాగింది. ఆకాలంలో? ఒక్కరోజు కూడా కులగణన అవసరం గురించి కాంగ్రెస్ ఆలోచించలేదు.1980లో మండల్ కమిషన్‌ను కూడా కాంగ్రెస్ వ్యతిరేకించింది. సామాజిక న్యాయం, సమానత్వం, వెనుకబడిన వర్గాల డేటా గురించి నిజంగా శ్రద్ధ ఉంటే.. అప్పుడు ఎందుకు వ్యతిరేకించారు?మన్మోహన్ సింగ్ గారు కూడా సోషల్ ఎకనామిక్ క్యాస్ట్ సెన్సస్ చేస్తామని చెప్పి–చివరికి దాన్ని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌కు పంపి ఫైల్‌ను నిలిపేశారు. 5,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి చేసిన సర్వే రిపోర్టును ప్రజల ముందు ఉంచలేదు.2026 నుంచి దేశంలో కులగణన జరుగుతోంది అంటే? అందుకు ఒక్కటే కారణం ప్రధాని నరేంద్ర మోదీ గారి చిత్తశుద్ధి, సంకల్పం. కాంగ్రెస్ లాంటి పార్టీలు సమాజాన్ని విడగొట్టే రాజకీయాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. అందుకే కాంగ్రెస్ మాటలను ప్రజలు వినరు.1931 తర్వాత దేశంలో కులగణన పూర్తిగా ఆగిపోయింది. అప్పటి నుంచి దశాబ్దాల పాటు కాంగ్రెస్ పాలించింది–కానీ ఒక్కరోజైనా ఆ దిశగా అడుగు వేయలేదు. కానీ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు రాజ్యాంగబద్ధంగా కులగణన చేస్తామని పారదర్శకంగా ప్రకటించారు. దాంతో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా అనేక వివరాలు తెలుసుకునే అవకాశం వస్తుంది.ఏ వర్గానికి పథకాలు నిజంగా చేరుతున్నాయి? ఇంకా ఎవరికి మద్దతు లభించాలి? ఎంతమంది వెనుకబడిన వర్గాలకు ఇంకా సహాయం అవసరమవుతోంది? సమాజానికి నేరుగా ఉపయోగపడే, వాస్తవ పరిస్థితులు బయటపడే కులగణన ఇది.మోదీ ప్రభుత్వం చేస్తున్న కులగణన– సామాజిక–ఆర్థిక పురోగతికోసం. కానీ కాంగ్రెస్ పార్టీ కులగణన అంటే? సామాజిక న్యాయం కాదు – పూర్తిగా రాజకీయ లాభం కోసం మాత్రమే. ''గ్లోబల్ సమిట్'' పేరుతో గోబెల్స్ స్టైల్లో ప్రచారం చేశారు? ఇప్పుడు మళ్లీ ఇదే గోబెల్స్ ప్రచారం కులగణన మీద చేస్తున్నారు.జిహెచ్ఎంసీ విస్తరణపై కూడా కాంగ్రెస్ గొప్పలకు పోయి ప్రచారం చేసుకోవడం.. కేవలం పబ్లిసిటీ కోసం నిర్ణయాలేనని ప్రజలకు అర్థమవుతోంది.కాంగ్రెస్ అంటే విభజన రాజకీయాలు, కాంగ్రెస్ అంటే కమిషన్స్, కాంగ్రెస్ అంటే కాంట్రాక్ట్స్ అన్న భావన ప్రజల్లో కలిగింది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు నిజమైన న్యాయం జరిగేలా పాలన చేయాలి. రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోవడం తగదని హెచ్చరిస్తున్నామన్నారు.

# వృద్ధుని అంత్యక్రియలకు వెస్సో సహాయం

హైదరాబాద్ డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన వృద్ధుడు షణ్ముఖ చారి వడ్రంగి వృత్తి చేసుకునేవారు. కొద్ది రోజుల క్రితం వారు అస్వస్థతతో శివైక్యం చెందారు. అనారోగ్య సమస్యలతో వివాహం కాని ఆయన కొడుకు వెంకట బాల బ్రహ్మాచారి(40) ఎలక్ట్రీషియన్ గా చిన్న, చిన్న పనులు చేసుకుంటున్నారు కానీ ఆదాయం అతి తక్కువ. అంత్యక్రియలకు తన వద్ద తగిన నిధి లేని పరిస్థితిలో బాల బ్రహ్మాచారి వెస్సో ట్రస్ట్ గురించి బంధుమిత్రుల ద్వారా తెలుసుకొని సహాయం అభ్యర్థించారు. వెస్సో ట్రస్టీలు స్పందించి, గౌరవ దాతల సహకారంతో, బాల బ్రహ్మాచారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియలు వంటి పుణ్యకార్యానికి సహకారం అందిస్తున్న గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# సికింద్రాబాద్‌లో దారుణం .. 13 ఏళ్ల బాలికపై నలుగు యువకులు సామూహిక అత్యాచారం

హైదరాబాద్ డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : సికింద్రాబాద్‌లో దారుణం జరిగింది.

13 ఏళ్ల బాలికపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు ఓ లాడ్జిలో బాలికతో ఉన్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ఇద్దరి వయస్సు 19 ఏళ్ల చొప్పున, మరో ఇద్దరి వయస్సు 17 ఏళ్ల చొప్పున ఉందని తెలిపారు

.సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బాలిక ఈ నెల 4వ తేదీన అదృశ్యమైంది. దాంతో తమ కూతురు (13) కనిపించడం లేదని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా బాలిక సికింద్రాబాద్ పరిధిలోని ఒక లాడ్జిలో ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లి నిందితులను అరెస్ట్ చేశారు.

బాలిక ఈ నెల 8న సికింద్రాబాద్ బస్టాండ్ పరిసరాల్లో సంచరిస్తుండగా.. నిందితులు ఆమెకు మాయమాటలు చెప్పి లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ విషయం వెల్లడైంది.

నిందితులపై పోక్సో కేసు నమోదుచేసినట్లు పోలీసుల తెలిపారు.

# కాకతీయ విశ్వవిద్యాలయానికి వెయ్యి కోట్లు మంజూరు చేయాలి : ఏబీవీపీ నిరసన



హనుమకొండ, డిసెంబర్ 11:కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ. 1,000 కోట్లు మంజూరు చేయాలని ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ రెండో గేటు వద్ద గురువారం విద్యార్థులు నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కేంద్రమైన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు మంజూరు చేసినట్లుగానే కాకతీయ విశ్వవిద్యాలయానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాకతీయ విశ్వవిద్యాలయంలో కనీస వసతులు కూడా లేవని వివరించారు. ఇక్కడ చదివే విద్యార్థులు అందరూ కూడా గ్రామీణప్రాంత ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాల బిడ్డలని తెలిపారు.

ఎన్నో ఆశలతో కేయూకు వస్తే కనీసం ఇక్కడ సదుపాయాలు కూడా అందుబాటులో లేవని వాపోయారు. కాకతీయ యూనివర్సిటీలో ఉన్న మహిళా ఇంజనీరింగ్ కాలేజీకి కనీసం వసతి గృహం కూడా లేకపోవడం బాధాకరమని అన్నారు. 470 రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకుండా, ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచడంతో విద్యార్థులం దరూ ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఇక్కడ ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు ఫణీంద్ర, ఉమేష్, మధు, రవితేజ, మల్లేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం..? రోజుకు ఎంత కావాలి..? వేటిని తినాలి..?



హైదరాబాద్ డిసెంబర్ 11(ఎక్స్ ప్రెస్ న్యూస్ );విటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది.

### విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం..?

విటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది. కనుక విటమిన్ ఇ మన శరీరానికి లభించాలంటే శరీరంలో తగినంత కొవ్వు ఉండాలి. లేదా కొవ్వు పదార్థాలతో కలిపి దీన్ని తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల విటమిన్ ఇ ని శరీరం సులభంగా శోషించుకుంటుంది. ఇక విటమిన్ ఇ వాస్తవానికి విటమినే అయినప్పటికీ ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. కనుక మనకు ఇది రెండు విధాలుగా లాభాలను అందిస్తుంది. ఓ వైపు విటమిన్ ఇ గా పనిచేస్తూనే మరోవైపు యాంటీ ఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది. ఇక విటమిన్ ఇ వల్ల మన శరీరం అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహిస్తుంది. అలాగే ఇది లోపిస్తే పలు లక్షణాలు, సంకేతాలను మన శరీరం తెలియజేస్తుంది.

### అనేక అవసరాలకు..

విటమిన్ ఇ మనకు చాలా స్వల్ప మోతాదులో అవసరం అవుతుంది. కానీ ఇది అనేక రకాల పనులను నిర్వర్తిస్తుంది. విటమిన్ ఇ వల్ల వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు లేదా అల్జీమర్స్ రాకుండా ఉండాలంటే విటమిన్ ఇ ఉండే ఆహారాలను రోజూ తినాలి. విటమిన్ ఇ వల్ల మూత్ర పిండాల పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో కొవ్వు గడ్డ కట్టకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. అలాగే మెదడు పనితీరుకు, మెదడు యాక్టివ్‌గా ఉండేందుకు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగేందుకు, చర్మాన్ని సంరక్షించేందుకు, పురుషుల్లో ఉండే నపుంసకత్వ సమస్యను తగ్గించేందుకు, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా విటమిన్ ఇ మనకు సహాయం చేస్తుంది.

### విటమిన్ ఇ లోపిస్తే..

విటమిన్ ఇ లోపిస్తే మెదడు పనితీరు మందగిస్తుంది. మతిమరుపు పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉండలేరు. చురుకుదనం పోతుంది. ఆలోచనా శక్తి సన్నగిల్లుతుంది. చర్మం పొడిగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, దురదలు వస్తాయి. శిరోజాలు చిట్లిపోయి అందవిహీనంగా మారుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు తగ్గిపోతుంది. నాడులు లేదా కండరాల నొప్పులు తరచూ వస్తుంటాయి. కొందరికి నీరసంగా ఉండి బలహీనంగా మారుతారు. చిన్న పని చేసినా అలసిపోతారు. కొందరికి గుండె కండరాలపై భారం పడి హార్ట్ ఎటాక్ వచ్చే చాన్స్ ఉంటుంది. కండరాలు క్షీణిస్తాయి. చిన్నారులు అయితే చదువుల్లో వెనుకబడతారు. కొందరికి కంటి చూపు మందగిస్తుంది. రాత్రి పూట రేచీకటి వచ్చే అవకాశాలు ఉంటాయి.

### ఎంత అవసరం, ఏమేం తినాలి..?

విటమిన్ ఇ వయస్సును బట్టి రోజుకు అవసరం అయ్యే పరిమాణం మారుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 6 నెలల వయస్సు ఉన్నవారికి రోజుకు 3 మిల్లీగ్రాముల విటమిన్ ఇ అవసరం అవుతుంది. అలాగే 6 నుంచి 12 నెలల వయస్సు ఉంటే. 4 మిల్లీగ్రాములు, 1 నుంచి 3 ఏళ్ల లోపు వారికి 6 మిల్లీగ్రాములు, 4 నుంచి 10 ఏళ్ల వయస్సు వారికి 7 మిల్లీగ్రాములు, ఆ పైన వయస్సు ఉండే వారికి రోజుకు 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ అవసరం అవుతుంది. ఇక విటమిన్ ఇ లోపం ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడుకోవచ్చు. అలాగే పలు ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, పల్లీలు, సోయాబీన్స్, పాలకూర, బ్రోకలీ వంటి ఆహారాలను తింటుంటే విటమిన్ ఇ అధికంగా లభిస్తుంది. దీంతో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.




# స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీకి చర్యలు తెసుకోండి

## -బిజెపి తెలంగాణా రాష్ట్ర అద్యక్షులు రామచంద్ర రావుకు హోంగార్డుల వినతి

హైదరాబాద్ డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించబడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చెయించేందుకు తగు చర్యలు తీసుకోవాలని హోంగార్డులు విజ్ఞప్తి చేసారు.ఈ మేరకు బిజెపి తెలంగాణా రాష్ట్ర అద్యక్షులు రామచంద్ర రావును కలిసి వినతి పత్రం, సమర్పించారు. గత 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమితులైన దాదావు 400 మంది హోంగార్డులు చాలీ చాలని రోజువారీ వేతనాలతో, కుటుంబాలకు దూరంగా ఉంటూ, తెలంగాణాలో విధులు నిర్వర్తిస్తున్నారని, వీరు ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగియున్నారు. ఇంటర్మీడియట్ వరకు వీరి చదువు ఆంధ్రప్రదేశ్ పూర్తి చేశారు. అందువల్ల వీరు తెలంగాణాలో నాన్ లోకల్ గా పరిగణించబడుతున్న కారణంగా తెలంగాణలోని కానిస్టేబుల్ సెలెక్షన్లో హోంగార్డు ఇచే వెసులుబాటును కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ సెలెక్షన్స్లో దరఖాస్తు చేసుకోగా, వీరి సర్వీసు తెలంగాణలో ఉంది గనుక ఆంధ్రలో "కోటా వరించదని చెబుతున్నారు. ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాలలో వీరు నష్టపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే రేషన్కారులు, ఇళ్లస్థలాలు, పక్కా గృహాలు వంటి తదితర అన్ని పథకాలు కోల్పోవడమేగాక, వీరి పిల్లల భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారుతోంది. వృద్ధాప్యంలో ఉన్న వీరి తల్లిదండ్రుల బాగోగులు చూసుకోలేక మరింత మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. దయచేసి తెలంగాణాలో పనిచేస్తున్న హోంగార్డులు మనోవేదనను అర్థం చేసుకుని ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేయవలసిందిగా కోరారు. అలాగే తెలంగాణా రాష్ట్రం స్థానికత కలిగి ఆంధ్రప్రదేశ్లో దాదాపు 200 మంది హోంగార్డులు పనిచేస్తున్నారు. తెలంగాణా స్థానికత కలిగిన 200 మంది హోంగార్డులను ఆంధ్రప్రదేశ్ కు బదిలీచేసి, ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన 200 మంది హోంగార్డులను తెలంగాణకు బదిలీ చేయడంవలన ప్రభుత్వం మీద ఎటువంటి బడ్జెట్ భారం పడబోదని పేర్కొన్నారు.కావున ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను వారి స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగు చర్యలు చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

# భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు

## –లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ

## –మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల

బెంగుళూరు డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) : మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌలిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు.సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఫ్లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్‌లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ–శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నా రు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

# ఏఐసిసి కార్యాలయాన్ని ముట్టడించిన బిసిలు .. అక్బర్ రోడ్ లో ఉద్రిక్తం

-రోల్ మోడల్ అంటే బిసిలను మోసం చేయడమేనా.. రాహుల్ గాంధీ
-బిసిలను నయవంచన చేసిన రేవంత్ రెడ్డి ని కొనసాగిస్తే, ఆ కుట్రలో రాహుల్‌కు భాగస్వామ్యం ఉన్నట్టే
-కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే, 42 శాతం హామీని అన్ని ఎన్నికల్లో అమలు చేయాలి
-కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను వెంటనే అమలులోకి తేవాలి
-జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ డిమాండ్



న్యూ డిల్లీ డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బిసిలకు "42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ " జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయాన్ని ముట్టడించారు. గురువారం బిసిలు పెద్ద సంఖ్యలో అక్బర్ రోడ్‌లోని ఏఐసిసి కార్యాలయానికి చేరుకుని ముట్టడి నిర్వహించారు.బిసి డిమాండ్ల నినాదాలతో ప్రాంతం మార్మోగింది.ముట్టడి కారణంగా అక్కడ ఉద్విగ్న పరిస్థితి నెలకొంది.బిసి నేతలు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.ఈ సందర్భంగా బిసి నేతలు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. రోల్ మోడల్ అంటే బిసిలను మోసం చేయడమేనా, రాహుల్ గాంధీ"42 శాతం బిసి లకు అమలు చేశాం" అన్నారు మరి ఆ అమలు ఎక్కడ? దేశంలో కుల సర్వే చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని రాహుల్ చెప్పారు.? మరి ఆ సర్వే లెక్కలు ఉన్నప్పటికీ బిసి రిజర్వేషన్లు తగ్గాయి ఎందుకు?అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, బిహార్ ఎన్నికల్లో బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ అదే తీరును కొనసాగిస్తోంది. బిసిలను నయవంచన చేసిన రేవంత్ రెడ్డి ని కొనసాగిస్తే, ఆ కుట్రలో రాహుల్‌కు భాగస్వామ్యం ఉన్నట్టే కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే, 42 శాతం హామీని అన్ని ఎన్నికల్లో అమలు చేయాలి కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా తెలంగాణలో బిసిలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి స్థానిక ఎన్నికలను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తప్పించాలని, బిసిలకు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం ద్వారా ఏఐసిసి తన నిజాయితీని రుజువు చేసుకోవాలని జాతీయ బిసిసంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు ."42 శాతం బిసి లకు ఇస్తామని రెండేళ్లు డ్రామా నడిపారు. ఇప్పుడు చేతులెత్తేయడం మోసం, దగా, నయవంచన" అని అరుణ్ అన్నారు.రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని ఆయన పేర్కొన్నారు.బిసిల విషయంలో రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే వెంటనే రేవంత్ రెడ్డి ని తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

"ఇది ఆరంభం మాత్ర మే. బిసిలను కాంగ్రెస్ మోసం చేసిన దానికి బాధ్యత తప్పదు'' అన్నారు.జనవరిలో పెద్ద ఎత్తున జన సమీకరణతో 10 జనపథ్ వద్ద ముట్టడి చేస్తామని ప్రకటించారు.బిసిల డిమాండ్లు అమలయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

# ఫోన్‌లో ఎక్కువసేపు మాట్లాడొద్దన్నందుకు భర్తను నరికి చంపిన భార్య

చింతపల్లి డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ బి);ఏపీలో దారుణం జరిగింది. అస్తమానం ఫోన్‌లో మాట్లాడుతున్న భార్యను మందలించినందుకు భర్తపై పగ పెంచుకుంది ఓ ఇల్లాలు. ఫోన్‌లో మాట్లాడుతున్న ప్రతిసారి ఈయన పెత్తనమేంది అనుకున్న భార్య తాను కట్టుకున్న భర్తను అతి కిరాతకంగా నరికి చంపింది. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం మేడూరు గ్రామంలో భార్య దేవి రోజు ఫోన్‌లో ఎక్కువ సేపు మాట్లాడుతుందని.. ఎవరితో అంత సేపు మాట్లాడుతున్నావని, నీకు పని పాట లేదా?, ఎప్పుడు చూసినా ఫోన్‌లో మాట్లాడుతున్నావని మందలించిన భర్త రాజారావు(45).దీంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి గొడవకు దారితీసింది. కోపం పెంచుకున్న దివి నిద్రిస్తున్న భర్తను తలపై గొడ్డలితో నరికింది. తీవ్రంగా గాయపడిన రాజారావును కొడుకు, కూతురు చింతపల్లి ఆసుపత్రికి తరలించారు. రాజారావు పరిస్థితి విషమంగా మారడంతో వైజాగ్ కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ రాజారావు మరణించినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను బ్రష్‌తో తోమాలి

– సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి



హైదరాబాద్ డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి ఉంచకూడదు

ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట. దీన్ని నివారించాలంటే రోజుకి కనీసం 2 సార్లు, ప్రతి సారి 2 నిమిషాల పాటు దంతాలను తోముకోవాలట. అలా తోముకోకపోతే బాక్టీరియా మొత్తం అలాగే ఉండి నోటి దుర్వాసన, దంత క్షయం వంటి సమస్యలు వస్తాయి. టూత్‌బ్రష్‌పై ఎలాంటి క్యాప్ ఉంచకూడదు. దీని వల్ల బ్రిజిల్స్‌పై బాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది మన దంతాలకు సమస్యలను కలగజేస్తుంది. ఇక ఓ సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజల్లో అధిక శాతం మంది నిత్యం 45 నుంచి 70 సెకండ్లలోపే దంతాలను తోమడం ముగించేస్తారని తేలింది. కానీ తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను తోమాల్సిందేనని దంత వైద్యులు చెబుతున్నారు

# అల్విదా నవాబ్ భాయ్‌సమద్ నవాబ్ మరణం కాంగ్రెస్ కు తీరని లోటు

-సమద్ నవాబ్ ను కడసారి చూపుకోసం వేలాదిగా తరలివచ్చిన జనం



కరీంనగర్, డిసెంబర్ 10:-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఇదారా ఏ ఖాదిమానే మిల్లత్ సెక్రటరీ అబ్దుల్ సమద్ నవాబ్ ను కడసారి చూడటం కోసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి, కరీంనగర్ పట్టణం నుంచి పార్టీలకతీతంగా ముస్లింలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, లారీ ఓనర్స్ అసోసియేషన్, డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు, పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, ప్రతినిధులు, అభిమానులు, జమాత్ లకు అతీతంగా ఇస్లామీయ ధార్మిక పండితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. హుస్సేనీపుర నుంచి బైపాస్ రోడ్ వరకు జన ప్రవహంతో కిక్కిరిసి పోయింది. పెద్ద ఎత్తున వాహనాలు రావడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వేలాది మంది అశ్రునయనాల నడుమ కరీంనగర్ బైపాస్ రోడ్ లో సమద్ నవాబ్ పట్టుదలతో, కృషితో నిర్మించిన మస్జిద్ అఫ్జల్ బియాబాని లో వందలాదిమంది ముస్లింల సమక్షంలో ఇస్లామీయ సాంప్రదాయం ప్రకారం చివరగా నమాజే జనాజా ఆచరించి, సమద్ నవాబ్ కృషితో సాధించిన పక్కనే గల ఖబ్రస్తాన్ లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈఅంత్యక్రియల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లతో పాటు పలువురు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ పేద ముస్లింల పక్షపాతిని, ప్రజా బాంధవుడిని సమాజం కోల్పోయిందన్నారు. సమద్ నవాబ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా మంది నాయకులు కేవలం తమ స్వార్థం కోసం జీవిస్తారని, ప్రజల క్షేమం కోసం, సమాజాన్ని ఉద్ధరించడం కోసం కొందరు నాయకులే పుడతారని, ప్రజాభిమానాన్ని సంపాదించి, పేదల అభిమానాన్ని చూరగొన్న నేతగా, సంఘ సంస్కర్తగా సమద్ నవాబ్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సమద్ నవాబ్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. సమద్ నవాబ్ మరణం తనను కలిచివేసిందని, ఆయన కుమారులను ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున సంతాపం ప్రకటించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# జయవరంలో కాంగ్రెస్ అభ్యర్థి ఏంద్రాల ప్రసాద్‌ఘన విజయం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 11:నేటినిజం (ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏంద్రాల ప్రసాద్ విజయం సాధించారు. అత్యంత ఉత్కంఠగా జరిగిన ఈ పోలింగ్‌లో ప్రసాద్ తన సమీప ప్రత్యర్థిపై 49 ఓట్ల స్వల్ప మెజారిటీతో సర్పంచ్ గా గెలుపొందారు. వేములవాడ రూరల్ మండలం గ్రామ ఓటర్లు మార్పును కోరుకుంటూ కాంగ్రెస్ అభ్యర్థికి పట్టం కట్టారని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, తమ అభ్యర్థి ప్రజల్లో మమేకం కావడమే ఈ విజయానికి కారణమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. విజయం అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ జయవరం గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# స్వీయ రక్షణపై హైస్కూల్ విద్యార్థినీలకు అవగాహన

– కరాటే ఇన్స్ట్రక్టర్ షియాన్ కే వసంత్ కుమార్




కరీంనగర్, డిసెంబర్ 11: (నేటినిజం ప్రతినిధి) పాఠశాల బాలికలకు స్వీయరక్షణ పద్ధతులను అందించడానికి, ప్రత్యేకంగా హై స్కూల్ విద్యార్థినిల కోసం పాఠశాల ప్రాంగణంలో ఒక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తన నైపుణ్యం, చురుకైన శిక్షణ పద్ధతుల కోసం ప్రసిద్ధి చెందిన సీనియర్ కరాటే ఇన్స్ట్రక్టర్ షియాన్ కే. వసంత్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులను స్వీయరక్షణకు అవసరమైన మౌలిక పద్ధతులతో సన్నద్ధం చేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ఆత్మవిశ్వాసం, అప్రమత్తత మరియు మానసిక స్థిరత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో వసంత్ కుమార్ అమ్మాయిలు తమ వ్యక్తిగత భద్రత కోసం క్రమంగా సాధన చేయగల సాధారణమైన కానీ ప్రభావవంతమైన కదలికలను చూపించారు. ఈ సెషన్ పరస్పర చర్యతో కూడినదిగా, శక్తివంతంగా ఉండి, విద్యార్థుల నుండి మంచి ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమానికి చైర్మన్ డాక్టర్ పొల్సాని సుధాకర్ రావు, డైరెక్టర్ (అకాడెమిక్స్) డాక్టర్ టీ లలిత కుమారి, అడ్వైజరీ కమిటీ సభ్యుడు గంద్ర లక్ష్మణ్ రావు, ప్రిన్సిపాల్ రేణుక బాలివాడ, వైస్ ప్రిన్సిపాల్ మోగిలి ప్రభాంత్ హాజరై, తమ ప్రేరణాత్మకమైన విషయాలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్ట్రక్టర్ లు వెూయిజ్, రాజశేఖర్, రిషి కుమార్ పాల్గొన్నారు

# ఆరేపల్లి కాంగ్రెస్ అభ్యర్థి ఇటిక్యాల రాజుఘన విజయం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 11:నేటినిజం (ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం ఆరే పల్లి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇటిక్యాల రాజు విజయం సాధించారు. అత్యంత ఉత్కంఠగా జరిగిన ఈ పోలింగ్‌లో రాజు తన సమీప ప్రత్యర్థిపై 75 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ గా గెలుపొందారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ అభ్యర్థికి పట్టం కట్టారని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో గతంలో సర్పంచ్ చేసిన అభివృద్ధి పాటు ప్రజల్లో మమేకం కావడమే ఈ విజయానికి కారణమని రాజు పేర్కొన్నారు. విజయం అనంతరం ఇటిక్యాల రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని మరోసారి నిలబెట్టుకుంటానని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు తనను గెలిపించిన గ్రామ ప్రజలకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# జనవరిలో శ్రీవారి ఆలయంలో పలు పర్వదినాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు

తిరుపతి డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తిరుమలలో డిసెంబర్‌తో పాటు జనవరి మాసంలో శ్రీవారి ఆలయంలో పలు పర్వదినాల సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నది. వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. డిసెంబర్ 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనున్నది. డిసెంబర్ 29న, ఇక వైకుంఠ ఏకాదశి డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతాయని తెలిపింది. జనవరి 25న రథ సప్తమి కారణంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే వీఐపీ దర్శనాలు ఉంటాయని.. ఆయా రోజుల్లో సిఫారసు లేఖలపై వచ్చే వారికి బ్రేక్ దర్శనాలు ఉండవని.. దర్శనాలకు సంబంధించిన సిఫారసు లేఖలు స్వీకరించలేమని తెలిపింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులను కోరింది.

# గ్రామీణ పిల్లల సాధికారత, రైతు సముదాయాల బలోపేతం "మేక్ దెమ్ షైన్"




హైదరాబాద్, డిసెంబర్ 11: జీవవిజ్ఞాన రంగాల్లో విశ్వవ్యాప్తమైన గుర్తింపు కలిగిన సంస్థ "బేయర్", తన నూతన సామాజిక కార్యక్రమం "నాటివో – మేక్ దెమ్ షైన్" ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశంలోని రైతు కుటుంబాల్లోని పిల్లలకు అభ్యాసన మార్గాలను అందించాలనే ధ్యేయంతో ఈ సామాజిక ప్రభావ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ప్రతి పిల్లవాడు ఎక్కడ జన్మించినా, తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసు కోగలిగే అవకాశం పొందాలి అనే విశ్వాసం మీద ఈ కార్యక్రమం ఆధారపడి ఉంది. ఆసక్తిని రగిలించే, అనుభవాత్మకమైన చదువు ద్వారా గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం, కుతూహలం, నైపుణ్యాలను పెంపొందించడం దీని లక్ష్యం.

గత 15 ఏళ్లుగా, బేయర్ యొక్క ప్రముఖ శిలీంద్రనాశిని బ్రాండ్ 'నాటివో' నాణ్యమైన , నమ్మకమైన, రాజీలేని పంట రక్షణ ను అందించడం ద్వారా భారత రైతుల విశ్వాసాన్ని గెలుచుకుంది. వేలాది పొలాల్లో "ధాన్యం ప్రకాశించటానికి" సహాయపడటం ద్వారా భారతదేశ రైతుల నమ్మకాన్ని సంపాదించుకుంది. ఈ చొరవతో, నాటివో తన ఉద్దేశ్యాన్ని పంటలకు మించి విస్తరించింది. మెరిసే పంటల నుండి మెరిసే భవిష్యత్తుల దిశగా. రైతుల పట్ల గల గౌరవం వాళ్ల సమాజ అభ్యున్నతికి కట్టుబడిన ఉన్నతమైన నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. ప్రతి నాటివో ప్యాక్ కొనుగోలు చేసినప్పుడు, దాని ద్వారా లభించే కొంత భాగం గ్రామీణ పిల్లల విద్యా అభివృద్ధి స్వావలంబన కోసం వినియోగించబడుతుంది.

డిజిటల్ పరిణామం వ్యవసాయ రంగాన్ని వేగంగా మలుస్తున్న ఈ కాలంలో, భారత గ్రామీణ యువత ప్రతిభావంతులుగా, నేర్చుకోవడానికి ఆసక్తిగలవారుగా ఉన్నప్పటికీ, విస్తృతమైన నేర్చుకునే అవకాశాల లోపం ఉంది. 'మేక్ దెమ్ షైన్' ఈ లోటును పూడ్చుతూ విద్య, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన నాయకత్వాన్ని పెంచే అనుభవ అవకాశాలను కల్పిస్తుంది తద్వారా యువత పెద్ద కలలు కనడానికి, దృఢంగా ఎదగడానికి ప్రేరణ పొందుతుంది.

ఈ కార్యక్రమం ప్రోటో విలేజ్లో ఇంటిగ్రేటర్ ఫౌండేషన్తో కలసి అమలవుతుంది. గ్రామీణ సమాజాల్లో స్వావలంబనను ప్రోత్సహించే లక్ష్యంతో పని చేస్తున్న ఈ సంస్థతో భాగస్వామ్యంలో రెండు వారాల పాటు జరిగే క్రమబద్ధమైన కార్యక్రమము రూపొందించబడింది. మొట్టమొదటి దశలో 100 మంది గ్రామీణ పిల్లలతో కూడిన మొదటి బ్యాచ్, నైపుణ్యాలు, వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడానికి రూపొందించబడింది. పాఠ్యాంశాలు పిల్లలను లోపలి నుండి బలోపేతం చేయడంపై దృష్టి పెడతాయి – మొదట అనుసంధానించబడిన అభ్యాసాలు యోగా ద్వారా భావోద్వేగ సమతుల్యత, స్వీయ-అవగాహన కరుణను నిర్మించడం, ఆపై వ్యవసాయం, జీవావరణ శాస్త్రం మరియు వ్యవస్థాపకత వంటి నిజమైన సమాజ సందర్భాలలో ఆచరణాత్మక స్టెమ్ అభ్యాసంతో వారి ఉత్సుకతను విస్తరించడం. చివరగా, స్పోర్ట్సింగ్ వంటి క్రీడల ద్వారా నాయకత్వం ఆత్మవిశ్వాసం పెంపొందించబడతాయి, పట్టుదల, సృజనాత్మకత స్వీయ వ్యక్తీకరణను ప్రోత్సహిస్తాయి.ఈ కార్యక్రమం విద్యా ప్రతిభ దాటి వ్యక్తిత్వ వికాసం వైపు దృష్టి సారిస్తుంది – ప్రత్యక్ష అనుభవం ద్వారా పిల్లల లోని అంతర్గత సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ప్రయత్నిస్తుంది.

# రుద్రవరం సర్పంచ్‌గా ఉర డి సునీత రాజిరెడ్డి



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 11:నేటినిజం (ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ అభ్యర్థి ఊరడి సునీత రాజిరెడ్డి సర్పంచ్ గా విజయం సాధించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, తమ అభ్యర్థి ప్రజల్లో మమేకం కావడమే ఈ విజయానికి కారణమని పలువురు బీ ఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. విజయం అనంతరం సునీత రాజిరెడ్డి మాట్లాడుతూ రుద్రవరం గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో పేదలకు బ్లాంకెట్స్ పంపిణి




హైదరాబాద్ డిసెంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ సీఈవో , ఫోస్టినా ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి. జగదీష్ కుమార్, మూడు సంస్థల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా పొలిటికల్ వింగ్ ఆనంద్ మురళి లావణ్య మేడ్చల్ జిల్లాలో 50 బ్లాంకెట్స్ చలికి పంచడం జరిగినది.

అలాగే ఉప్పరపల్లి అత్తాపూర్ ఏరియాలో 100 బ్లాంకెట్స్ సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని పంపిణీ చేయడం జరిగినదని డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పి. జగదీష్ కుమార్,జి. మధుకర్ గౌడ్, ఎం. ఆనంద మురళి, ఎం.లావణ్య బి. ప్రేమలత, ఎం.సావిత్రి, పి. కవిత, జి.శశి కుమారి, రూపా దేవి, రాజు,పి. ఉషారాణి, బి.నాగరాజు, సిహెచ్.కళ, షరీఫ్ ఉన్నిసా, శేషు, లతా, జోస్పిన్, తడితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.